



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 52 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 30 అక్టోబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


### మకాం మార్చిన

# రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

మరికొద్ది రోజుల్లో జార్ఖండ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి చావో రేవో అని చెప్పాలి. జార్ఖండ్ రాష్ట్రంలో అధికారం చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఒకప్పుడు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో జార్ఖండ్ కూడా ఒకటి. అయితే కాలక్రమేపి రాష్ట్రంలో కాంగ్రెస్ హవా తగ్గిపోతూ వచ్చింది. ముఖ్యంగా శిబు సోరెన్ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుకు గండి కొట్టారు. ఇక త్వరలో జరగబోయే ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పెద్దగా ఆశలు పెట్టకున్నట్టు కనిపించడం లేదు. ఇప్పటికే అక్కడి పార్టీ పరిస్థితి ఏం బాలేదని నేతలు **మిగతా 2లో..**

### 500 ఏళ్ల తర్వాత రాముడి ఇంట్లో

# తొలి దీపావళి..



**అయోధ్య :** అయోధ్య రామ మందిరం ఈ ఏడాది జనవరిలో అత్యంత వైభవంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఎన్నో ఏళ్ల ఆకాంక్ష.. మరెన్నో వివాదాలు.. అంతకుమించిన ఉద్వేగాలతో అయోధ్యలో బాల రాముడి ఆలయ ప్రతిష్ఠాపన జరిగింది. దేశ విదేశాల **మిగతా 2లో..**

### మహారాష్ట్రలో ముగుస్తున్న

# నామినేషన్ల గడువు



**ముంబై :** మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఎన్డీయేపై పైచేయి సాధించాలని ప్రయత్నిస్తున్న విపక్ష మహా వికాస్ అఘాడీ కూటమికి సీట్ల పంపకాలు తలనొప్పిగా మారాయి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు గడువు **మిగతా 2లో..**




# సూపర్ సిక్స్-1


## పేరు-ఊరు.. రెండూ గొప్పే.. !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కొన్ని కొన్ని ప్రభుత్వ పథకాలు పేరు గొప్ప ఊరు దిబ్బ! అన్నట్టుగా ఉంటాయన్న వాదన ఉంది. గతంలో వైసీపీ అమలు చేసిన పథకాలు కూడా.. ఒకటి రెండు ఇలానే ఉన్నాయి. ఉదాహరణకు.. అర్బన్ ప్రాంతాలలో మధ్య తరగతి ఉద్యోగులు, వ్యాపారుల కోసం.. జగన్ ప్రభుత్వం ఇళ్లు నిర్మించాలని భావించింది. దీనికి సంబంధించి పెద్ద ఎత్తున ప్రచారం కూడా చేశారు. 40 శాతం సొమ్ము మీరు కడితే.. 60 శాతం ప్రభు త్వమే భరిస్తుందని కూడా చెప్పారు. కానీ, ఎవరూ ముందుకు రాలేదు. ఇది వైసీపీ సర్కారుకు మధ్యతరగతి ఓటుబ్యాంకు ఏమేరకు చేరువైంద నే విషయాన్ని స్పష్టం చేసింది. అంటే.. ఒకరకంగా ఇది విఫలమైంది. ఇలా.. కొన్ని కొన్ని పథకాలు ప్రతి ప్రభుత్వానికీ పేరు తెచ్చేవి ఉంటాయి.. ఫెయిల్ అయ్యేవి కూడా ఉంటాయి. ఇక, ఇప్పుడు కూటమి ప్రభు త్వం వచ్చింది. తొలిదఫా సూపర్ సిక్స్‌లో భాగంగా.. ఉచిత గ్యాస్ పథకాన్ని ప్రారంభించనుంది. ఈ నెల 31న చంద్రబాబు దీనిని ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా.. చంద్రబాబు మహిళా ఓటర్ల సానుభూతితో పాటు.. పక్కాగా మహిళల ఓట్లను టీడీపీకి అనుకూలంగా మార్చుకోవాలన్న ఉద్దేశంతో ఉన్నారు. దీంతో మహిళల కోసమే ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ నెల 29 నుంచి బుకింగ్ కూడా ప్రారంభం అవుతోంది. ఇక, ఈ పథకం ఏమేరకు సర్కారు కు మేలు చేస్తుంది? అనే విషయాన్ని పరిశీలిస్తే.. బాగానే వర్కవుట్ అయ్యే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 1.2 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో ఉన్నతస్థాయి వర్గాలను తీసేసినా.. జిల్లాకు రమారమి 5 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఈ పథకం పరిధిలో కి వచ్చినా.. మొత్తంగా 15 లక్షల ఓట్లు ఎక్కడకీ పోవన్న ధీమా వ్యక్తమవుతోంది. ఏడాదికి 3 సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఇది మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేకూరుస్తుందన్న భావన అయితే **మిగతా 2లో..**

### ఏమైనా

# జరగొచ్చు

## అన్నింటికీ సిద్ధంగా ఉండాలి



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రి మీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు, సోషల్ వారియర్స్‌ను ఉద్దేశించి ఆయన కీలక ట్వీట్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారంలో విఫలం అయ్యారని కేటీఆర్ అన్నారు. తమ వైఫల్యాలను, అవినీతిని **మిగతా 2లో..**

# వైసీపీ స్లాట్ లోకి జనసేన ?




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజకీయాల్లో శూన్యత అన్నది ఒక్కోసారి ఉంటుంది. మరి కొన్ని సార్లు చేసుకోవాల్సి వస్తుంది. ఇపుడు ఏపీలో అదే పని జరుగుతోందా అంటే జనసేన అధినాయకత్వం ఆలోచనలు చూసూంటే అదే అవును అనిపించేలా ఉంది. ఏపీలో వైసీపీ ఓటమి పాలు అయ్యాక బాగా వీక్ అవుతోంది. ఆ పార్టీలోని నేతలు అంతా కూటమి వైపుగా సాగుతున్నారు. కొందరు టీడీపీని ఎంచుకుంటే మరికొందరు జనసేన వైపు వస్తున్నారు. ఇక వైసీపీలో ఉన్న వారిలో అత్యధికులు పార్టీలో ఉన్నారా లేదా అన్నట్లుగా ఉన్నారు. వైసీపీలో జగన్ కి పార్టీ నేతల నిర్లిప్తత కొంత ఇబ్బందిని పెడుతోంది. పార్టీని పుంజుకునేలా చేయాలని ఎంత చూసినా నేతల నుంచి తగినంత స్పందన రావడం లేదు. మరో వైపు చూస్తే టీడీపీ కూటమి ఎత్తుకు పై ఎత్తు వేస్తూ వైసీపీని చిత్తు చేస్తోంది టీడీపీ జనసేన రెండూ వైసీపీని టార్గెట్ చేస్తున్నాయి. ఎక్కడ వీలైతే అక్కడ వైసీపీని దెబ్బ తీయడానికి కాచుకుని కూర్చున్నాయి. జనసేన అయితే కొత్తగా నాయకత్వాన్ని నిర్మించుకోవాలని మొదట భావించింది. కానీ **మిగతా 2లో..**

### వెలుగులోకి

# వైసీపీ జీవోలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

వైసీపీ హయాంలో జగన్ సర్కారు ఇచ్చిన చాలా ఉత్తర్వులను బయటకు వెల్లడించలేదు. ఇలా.. 2021-24 మధ్య సుమారు 200లకు పైగానే జీవోలు బయట ప్రపంచానికి తెలియకుండా దాచేశారన్నది అప్పట్లో ప్రతిపక్షంగా ఉన్న టీడీపీ పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించింది. అంతేకాదు.. తాము అధికారంలోకి వస్తే.. ప్రతిజీవోను పారదర్శకంగా **మిగతా 2లో..**

### సత్య నాదెళ్లతో

# నారా లోకేష్

## ఏపీకి భారీగా పెట్టుబడులు..!



**డల్లాస్ (యుఎస్ఏ) :** ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటనలో బిజీ బిజీగా గడుపుతున్నారు. ఏపీకి పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా పలు కంపెనీల సీఈఓలు, అధినేతలతో సమావేశం అవుతున్నారు. తాజాగా నారా లోకేష్ మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్లను కలిశారు. ఏపీలో ఉన్న అవకాశాలపై సత్య నాదెళ్లకు లోకేష్ వివరించారు. ఏపీలో డిజిటల్ గవర్నెన్స్ కు టెక్నికల్ సహాయం అందించాలని ఈ **మిగతా 2లో..**

### ఆస్తుల వివాదంపై

# విజయమ్మ సంచలన లేఖ!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, షర్మిల మధ్య జరుగుతున్న ఆస్తుల వివాదం ఇప్పుడు అత్యంత హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో వైఎస్ విజయమ్మ ఎంట్రీ ఇచ్చారు. గత కొన్ని రోజులుగా ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, షర్మిల మధ్య జరుగుతున్న ఆస్తుల వివాదం ఇప్పుడు అత్యంత హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో వైఎస్ విజయమ్మ ఎంట్రీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఓ లేఖ రాశారు. ఇందులో పలు కీలక విషయాలు వెల్లడించారు. అవును... జగన్ - షర్మిల మధ్య నెలకొన్న ఆస్తుల వ్యవహారం తీవ్రమవుతున్న నేపథ్యంలో.. నాలుగు గోడల మధ్య వ్యవహారం బజారుకు వచ్చిందనే కామెంట్లు వినిపిస్తున్న తరుణంలో... **మిగతా 2లో..**

### హవ్వ ...అన్నవరంలో

# విమానాశ్రయం సాధ్యమేనా ?!



4

(మొదటిపేజీ తరువాయి)

## రాహుల్ గాంధీ

చెబుతున్నారు. అంతర్గత కుమ్ములాటలతో కాంగ్రెస్ పార్టీ మునిగిపోయింది. నేతల మధ్య సఖ్యత కుదరడం లేదు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఇప్పటికే పలుమార్లు రాష్ట్రంలో పర్యటించి పార్టీని బలోపేతం చేయడానికి చేసిన ప్రయత్నాలు ఏమీ ఫలించినట్టు కనిపించడం లేదు. దీంతో రాహుల్ గాంధీ సైతం జార?ండ్ రాష్ట్రంపై పెద్దగా ప్రాధాన్యత చూపించడం లేదు. తన గెలిచి రాజీనామా చేసిన వయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గంలోనే రాహుల్ ఎక్కువగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎటువంటి వ్యూహాలు లేకుండా కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ముందుకు వెళ్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వ్యతిరేకతను క్యాష్ చేసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఫెయిల్ అయినట్టే కనిపిస్తోంది. పార్టీలో చోటు చేసుకున్న అంతర్గత విభేదాలు కాంగ్రెస్ పార్టీకి పెద్ద తలనొప్పిగా మారాయి. మరోవైపు ఈసారి ఎలాగైనా జార?ండ్‌లో పాగా వేయాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. బీజేపీ ఆ దిశగా ప్రయత్నాలు సైతం మొదలుపెట్టింది. గత ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన గిరిజన ఓటర్లను తమవైపు తిప్పుకోవడంలో బీజేపీ సక్సెస్ అయిందనే చెప్పాలి.గత ఎన్నికల్లో తృటిలో చేజారిన విజయాన్ని ఈసారి ఎలాగైనా చేజిక్కించుకోవాలని విశ్వప్రయత్నాలు చేసింది. పైగా జార?ండ్‌లో తన పరిధిని విస్తరించడానికి ప్రాంతీయ పార్టీలతో పొత్తులను కూడా చురుకుగా కొనసాగిస్తోంది. ఇన్ని ప్రతికూలతలను దాటుకుని జార?ండ్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం అంటే మామూలు విషయం కాదనిపిస్తోంది.

## తొలి దీపావళి..

నుంచి హాజరైన ప్రముఖుల నడుమ.. ప్రధాని మోదీ చేతుల మీదుగా.. అందంగా ముస్తాబైన అయోధ్యలో..బాల రాముడు కొలువయ్యాడు. ఈ వేడుకలను చూసేందుకు భక్తులకు రెండు కళ్లూ చాలలేదంటే అతిశయోక్తి కాదేమో..? అందుకే ఈసారి ప్రత్యేకమైన దీపావళిని చూస్తున్నామని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. 500 ఏళ్ల తర్వాత రాముడు తన ఇంట్లో కూర్చున్నాడని పేర్కొన్నారు. రోజ్ గార్ మేళాలో భాగంగా వర్చువల్ గా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ప్రజలకు 'ధన త్రయోదశి' శుభాకాంక్షలు తెలిపారు. మరో రెండ్రోజుల్లో ప్రత్యేక దీపావళి జరుపుకోబోతున్నామన్నారు.

**ఇందుకే ప్రత్యేక దీపావళి..**

అయోధ్యలో ఆటంకాలన్నీ తొలగి దాదాపు 500 ఏళ్ల తర్వాత రామాలయం సాకారమైన సంగతి తెలిసిందే. అలా అయోధ్య ఆలయంలోకి శ్రీరాముడు కొలువైన తర్వాత వచ్చిన తొలి దీపావళి ఇదే. ఈ ఏడాది జనవరిలో సంక్రాంతి తర్వాత అయోధ్య రామాలయం ప్రారంభమైంది. ఆ తర్వాత ఉగాది, వినాయక చవితి, దసరా పండుగలు జరిగాయి. ఇప్పుడు దీపావళి వచ్చింది. కాగా, ఈ ప్రత్యేక వేళకు మనం ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నామని మోదీ అభివర్ణించారు. ఈ దీపావళి కోసం ఎన్నో తరాలు గడిచాయని.. లక్షలాది మంది ప్రాణత్యాగం చేశారని, హింసను భరించారని మోదీ అన్నారు. అలాంటి ప్రత్యేక గొప్ప దీపావళిని చూసేందుకు మనమందరం చాలా అదృష్టవంతులమని పేర్కొన్నారు. యువతకు గరిష్ఠంగా ఉపాధి కల్పించడం తమ ప్రభుత్వ నిబద్ధతగా చెప్పారు.

**ఉద్యోగ దీపావళి..**

కేంద్ర ప్రభుత్వం దేశంలో 40 ప్రదేశాల్లో రోజ్ గార్ (ఉద్యోగ) మేళాలను నిర్వహించింది. దీంతో వివిధ మంత్రిత్వశాఖల్లో నియామకాలను చేపట్టారు. కొత్త ఉద్యోగులకు 'కర్మయోగి ప్రారంభ్' విధానం కింద శిక్షణ ఇస్తున్నారు. ఐజీవోటీ కర్మయోగి పోర్టల్ లో దాదాపు 1,400 కోర్సులను అందుబాటులోకి తెచ్చారు. వివిధ రంగాల్లో నైపుణ్యాలను నేర్పేందుకు ఇవి ఉపయోగపడతాయి. మొత్తంమీద 51 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశామని ప్రధాని మోదీ చెప్పారు. రోజ్ గార్ మేళాలను తెలుగు రాష్ట్రాల్లోని విశాఖపట్నం, హైదరాబాద్ లలో నిర్వహించారు. వైజాగ్‌లో వీఎంఆర్డీఏలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఇక హైదరాబాద్‌లోని భారతీయ విద్యాభవన్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హాజరయ్యారు. 155 మందికి ఆయన నియామక పత్రాలు అందించారు.

## నామినేషన్ల గడువు

ఇవాళ్టితో ముగుస్తున్నా ఇంకా పలు చోట్ల సీట్ల పంపకాలపై క్లారిటీ రావడం లేదు. దీంతో ఏం జరగబోతుందన్న ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో చివరి నిమిషంలో బీఫామ్ లతో అభ్యర్థులు పరుగులు తీయక తప్పేలా లేదు. ముఖ్యంగా మహా వికాస్ అఘాడీ కూటమిలో భాగస్వాములుగా ఉన్న కాంగ్రెస్, ఉద్ధవ్ సేన మధ్య సీట్ల పంపకాలు ఇంకా తేలలేదు. ఇప్పటివరకూ ప్రకటించిన సీట్ల జాబితా ప్రకారం చూస్తే కాంగ్రెస్ 102 సీట్లకు పోటీ చేస్తోంది. ఉద్ధవ్ సేన 84 సీట్లలోనూ, పవార్ ఎన్సీపీ 82 సీట్లలోనూ పోటీ చేస్తోంది. దీంతో మూడు పార్టీలు కలిపి 268 సీట్లకు అభ్యర్థుల్ని ప్రకటించినట్లయింది. మిగిలిన 20 సీట్లకు అభ్యర్థుల ఖరారు విషయంలో కాంగ్రెస్, ఉద్ధవ్ సేన మధ్య ప్రతిష్టంభన నెలకొంది. "స్టార్ హీరోయిన్ భర్త సంచలన నిర్ణయం" ముంబై మహానగర పరిధిలోకి వచ్చే వెర్సోవా, బైకుల్లా, వడాలా సీట్ల విషయంలో కాంగ్రెస్ చివరి నిమిషం వరకూ పట్టుబట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా సీట్లలో ఇప్పటికే ఉద్ధవ్ సేన అభ్యర్థుల్ని ప్రకటించింది. దీంతో వారిని ఉపసంహరించుకునేలా చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. వీటికి బదులుగా బోరివాలీ, ములుండ్ సీట్లు ఆఫర్ చేస్తున్నట్లు తెలుస్తోంది. శివసేన నేత సంజయ్ రౌత్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ రమేశ్ చెన్నితాల తుది చర్చలు జరుపుతున్నారు.

## ఏమైనా జరగొచ్చు

ప్రశ్నిస్తున్నందుకు బీఆర్ఎస్ నాయకుల మీద కాంగ్రెస్ పార్టీ నేతలు అసహనంతో ఉన్నారని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు బయటకు తెస్తున్న సోషల్ వారియర్స్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు చెప్పారు. అలాగే.. రాష్ట్రంలో గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలను కూడా ప్రస్తావనకు తెచ్చారు. సుదీర్ఘమైన రాజకీయ కక్ష సాధింపులు ప్రారంభమయ్యాయని.. ఇది తొలి అంకం మాత్రమేనని కేటీఆర్ వివరించారు. రానున్న రోజుల్లో మరింత బురదజల్లే రాజకీయాలు వస్తాయని చెప్పారు. కుట్రలు, వ్యక్తిగత దాడులు, అబద్ధపు ప్రచారాలను ఎదుర్కొనేందుకు మరింత సిద్ధంగా ఉండాలని సూచించారు. 'త్వరలోనే మనపై కేసులు పెట్టడం, తప్పుడు ప్రచారం చేయడం చూస్తాం. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ పెయిడ్ సోషల్ మీడియా ట్రోల్స్ మనల్ని టార్గెట్ చేస్తాయి. ఏం జరిగినా ఆశ్చర్యపోవద్దు. వాటిని మీ దృష్టి మరల్చనివ్వవద్దు' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. డీప్ ఫేక్ టెక్నాలజీతో వీడియోలు వదులుతారని, పెయిడ్ ఆర్టిస్టులతో నాటకాలు వేయిస్తారని పేర్కొన్నారు. ప్రజాసమస్యలపై పోరాటంలో ఏ మాత్రం వెనక్కి తగ్గొద్దని కోరారు. రేవంత్ 420 వాగ్దానాల అమలులో వైఫల్యాలను ప్రజల ముందు ఉంచాలని పిలుపునిచ్చారు.

## నారా లోకేష్

సందర్భంగా కోరారు. రాష్ట్ర రాజధానికి ఏఐ క్యాపిటల్‌గా తీర్చిదిద్దేందుకు మైక్రోసాఫ్ట్ సహకారం అవసరమన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పర్యటనకు రావాలని సత్య నాదెళ్లను లోకేష్ ఆహ్వానించారు. లోకేష్ చెప్పినవన్నీ నోట్ చేసుకున్న సత్య నాదెళ్ల.. తమ కంపెనీ క్లౌడ్ కంప్యూటింగ్, ఎంటర్ ప్రైజ్ టెక్నాలజీ రంగాల్లో కీలకు పని చేస్తుందని అన్నారు. ఈ రంగల్లో తమ కంపెనీ ప్రపంచ కంపెనీగా ఉందని.. సాఫ్ట్ వేర్ తో పాటు వివిధ రంగాల్లో తమ కంపెనీ పని చేస్తుందని వివరించారు. ఈ సంవత్సరం అక్టోబర్ నాటికి మైక్రోసాఫ్ట్ 3.1 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ గా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ కంపెనీ 2023లో 211.9 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించినట్లుగా గుర్తు చేశారు. "మంత్రి నారా లోకేష్ మనవి, వైసీపీ దెబ్బ కొట్టాలని ప్లాన్, సీన్ రిపీట్!! " దీని స్పందనగా.. ఏపీను ఐటీ రంగంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టాలని చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఐటీ హబ్ లు, ఎన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటు చస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు మైక్రోసాఫ్ట్ కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. క్లౌడ్ సేవల్ల మైక్రోసాఫ్ట్ సహకారం చాలా అవసరమన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింట్ బిజినెస్ తో విధానంతో రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షిస్తున్నట్లు గుర్తు చేశారు. అంతకు ముందు నారా లోకేష్ టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజాతో భేటీ అయ్యారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి అనంతపురం అనుకూలంగా ఉంటుందని వివరించారు.అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు ఏపీ తీరప్రాంతం అనుకూలమని పేర్కొన్నారు. ఆ తర్వాత డల్లాస్‌లో పెరోట్ గ్రూప్ ఛైర్మన్ రాస్ పెరోట్ జూనియర్‌ను లోకేష్ కలిశారు. మరికొంత మంది కంపెనీల సీఈఓలను లోకేష్ కలిసే అవకాశం ఉంది.

## సూపర్ సిక్స్-1

సర్కారులో ఉంది. ఇతర పథకాల సంగతి ఎలా ఉన్నా.. ప్రస్తుతం ఇస్తున్న గ్యాస్ పథకం ఊరు-పేరు కూడా బాగానే తీసుకువస్తుందని కూటమి పార్టీలు విశ్వసిస్తున్నాయి.

**ఏపీలో ఫ్రీ గ్యాస్ సిలెండర్ల బుకింగ్ మొదలు :** ఏపీలో గత ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం అమలుకు కూటమి సర్కార్ తొలి అడుగు వేసింది. ఈ దీపావళి నుంచి పథకం అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం ఇవాళ దీనికి సంబంధించిన బుకింగ్స్ ప్రారంభించింది. చంద్రబాబు ఎల్లుండి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం సోంపేటలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఏపీలో ఉచిత సిలెండర్ల పథకం అమలుకు ఏటా రూ. 2684.75 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసిన ప్రభుత్వం ఇందులో తొలి విడతగా రూ. 894.92 కోట్లను విడుదల చేసేందుకు నిన్న అనుమతి ఇచ్చింది. ఈ నిధులు త్వరలో విడుదల కానున్నాయి.ఈ నెల 31న సీఎం చంద్రబాబు ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం ప్రారంభించగానే.. రాష్ట్రవ్యాప్తంగా తొలి సిలెండర్ ఇళ్లకు డెలివరీ ప్రారంభం అవుతుంది. వీటికి బుకింగ్స్ ఇవాళ ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో సిలెండర్లు ఎలా బుక్ చేసుకోవాలన్నది సూచిస్తూ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం లబ్దిదారులు గ్యాస్ సిలెండర్లను తమ గ్యాస్ కంపెనీ (హెచ్పీసీఎల్, బీపీసీఎల్, ఇండేన్ గ్యాస్) వెబ్ సైట్ లో కానీ, మొబైల్ ఫోన్లో ఐవీఆర్ నంబర్ కు మిస్ కాల్ ఇవ్వడం ద్వారా కానీ, గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం, అమెజాన్ పేలో కానీ, వాట్సాప్ లో కానీ, గ్యాస్ కంపెనీ డిస్టిబ్యూటర్ ఆఫీసు వద్ద కానీ బుక్ చేసుకోవచ్చు. బుకింగ్ తర్వాత లబ్దిదారుడి ఫోన్ కు సిలెండర్ బుక్ అయినట్లు ఒక మెసేజ్ వస్తుంది. గ్యాస్ డీలర్ వద్ద సిలెండర్ డెలివరీ కోసం బిల్ జనరేట్ అవుతుంది. సిలెండర్ లబ్దిదారుడికి డెలివరీ చేసేటప్పుడు ఫోన్ కు ఓటీపీ వస్తుంది. అది చెప్తే డెలివరీ బాయ్ సిలెండర్ ఇస్తారు. సిలెండర్ డెలివరీ తర్వాత డిస్టిబ్యూటర్ వెబ్ సైట్ లో ఈ వివరాలు అప్ డేట్ చేస్తారు. వెంటనే లబ్దిదారుడికి సిలెండర్ డెలివరీ అయినట్లు మరో మెసేజ్ వెళ్తుంది. ఆ తర్వాత 24 గంటల్లో గ్యాస్ సిలెండర్ సబ్సిడీ మొత్తం లబ్దిదారుడి ఖాతాలో జమ అవుతుంది.

## వైసీపీ స్లాట్ లోకి జనసేన ?

ఇపుడు మాత్రం ఆలోచనలు మారాయని అంటున్నారు. అలాగే ఆట తీరు మార్చింది అని అంటున్నారు. వైసీపీ నుంచి వచ్చే బిగ్ షాట్స్ కి ఘన స్వాగతం పలకడమే కాకుండా డోర్స్ ఓపెన్ చేసింది. ఎందుకంటే పార్టీ నాయకత్వాన్ని ఎక్కడికక్కడ బలోపేతం చేయడం మంచిదే కానీ అది లాంగ్ టెర్మ్ ప్రాసెస్. అదే టైం లో వైసీపీ ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉంది. ఒక విధంగా చెప్పాలీ అంటే సంక్షోభంలో ఉంది. దానికి క్యాష్ చేసుకోవడమే రాజకీయంగా ఉత్తమం అని జనసేన భావిస్తోంది. వైసీపీకి ఏ మాత్రం చాన్స్ ఇచ్చినా మళ్ళీ బలంగా మారుతుందని అది జనసేన భవిష్యత్తు అలాగే పార్టీ విస్తరణకు అడ్డంకిగా మారుతుందని భావించే చాలా మందిని వరసబెట్టి చేర్చుకుంటున్నారు అని అంటున్నారు. ఇప్పటికే కొందరు మాజీ ఎమ్మెల్యేలను మాజీ మంత్రులను జనసేన చేర్చుకుంది. నిజానికి అది జనసేన అధినాయకత్వం పాలసీయే కాదు, కానీ రాజకీయ అనివార్యతే అలా వ్యూహాలు మార్చేలా చేసింది అని అంటున్నారు. ఇక మీదట కూడా మరింత మందిని వైసీపీ నుంచి ఆకర్షించే కార్యక్రమానికి జనసేన తెర తీస్తోందని అంటున్నారు. జనసేనలో చేరడం వల్ల ఆ పార్టీ నేతలకు కూడా లాభంగానే ఉంది అని అంటున్నారు. అక్కడ పోటీ నాయకత్వం లేకపోవడం ఒక రకమైన అడ్వాంటేజ్ అయితే రేపటి రోజున కూటమిలో అధికారం పంచుకునే చాన్స్ కూడా దక్కుతుంది అన్నది మరో అడ్వాంటేజ్. ఇలా ఉభయకుశలోపరిగా ఈ చేరికలు ఉంటున్నాయి. ఏపీలో వైసీపీని బాగా తగ్గించాలన్నది నిన్నటి దాకా టీడీపీ ప్లాన్ అయితే దానికి జనసేన కూడా జత కలుస్తోంది. ఎందుకు అంటే వైసీపీ ఎంత బలహీనం అయితే అంతలా ఎదిగే పార్టీ ఏపీలో జనసేన మాత్రమే అని అంటున్నారు. ఏపీలో ఎటూ టీడీపీ బలంగా ఉంది. దానితో ఢీ కొట్టే పార్టీగా వైసీపీ ఉండాల్సింది. అయితే రాజకీయంగా కొన్ని సమస్యలు ఆ పార్టీని వెంటాడుతున్నాయి. దాంతో వైసీపీని వీక్ చేస్తే ఆ పొలిటికల్ స్లాట్ లోకి సులువుగా వెళ్లవచ్చు అన్నదే జనసేన ఎత్తుగడగా చెబుతున్నారు. దాంతో రానున్న రోజులలో ఏపీలో అనేక సంచలన పరిణామాలు చోటు చేసుకునే వీలు ఉందని అంటున్నారు.

## విజయమ్మ సంచలన లేఖ!

వైఎస్ విజయమ్మ ఎంట్రీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె లేఖలో పేర్కొన్న విషయాలను ఇప్పుడు చూద్దామ్.! ఇందులో భాగంగా... "రాజశేఖర్ రెడ్డి ప్రేమించే ప్రతీ హృదయానికీ, ఈ కుటుంబాన్ని ఆదరించి అక్కున చేర్చుకున్న ప్రతీ ఒక్కరికీ మీ విజయమ్మ చేస్తున్న అభ్యర్థన" అని మొదలైన ఈ లేఖలో... ఇప్పుడు జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే మనసుకు చాలా బాదేతుందని.. తన కుటుంబానికి ఏ దిష్టి తగిలిందో అర్థం కావడం లేదని అన్నారు. నేను అడ్డుకోవడానికి ఎంత ప్రయత్నించినా.. జరగకూడనివి అన్నీ నా కళ్లముందే జరిగిపోతున్నాయి. ఈ కుటుంబం గురించి ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు మాట్లాడుతున్నారు. అబండ్దాల పరంపర కొనసాగుతుంది. తెలిసి కొంత, తెలియకుండా కొంత మాట్లాడుతున్నారు. ఇవి కొనసాగకూడదు. నా పిల్లలిద్దరికీ కాదు.. చెప్పాలంటే ఇది రాష్ట్రానికి కూడా మంచిది కాదు. నేను మీ ముందుకు ఈ విషయంగా రాకూడదని అనుకున్నాను.. అయినా రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కుటుంబం గురించి మాట్లాడుతున్నవారందరికీ ఒకటే అడుగుతున్నాను! రాజశేఖర్ రెడ్డి గారు మన మధ్యనుంచి వెళ్లిపోయాక నా పిల్లలను, ఆయన ఉన్నప్పటి కంటే ఎక్కువగా ప్రేమించి, ఆదరించి అక్కున చేర్చుకున్నారు. ఇది నేను ఎన్నటికీ మరిచిపోలేను. అందుకు నా జన్మంతా మీకు రుణపడి ఉంటూ హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నా పిల్లల గురించి తక్కువ చేసి మాట్లాడొద్దు.. ముఖ్యంగా సోషల్ మీడియాలో కల్పిత కథలు రాయవద్దు.. దూషణలు చేయవద్దు.. ఈ కుటుంబం మీద ప్రేమ ఉంటే ఇంతకంటే ఎక్కువ మాట్లాడొద్దు.. "బ్లడ్ ఈజ్ థిక్కర్ దేన్ వాటర్". వాళ్లు ఇద్దరూ సమాధాన పడతారు. ఈ సమయంలో మీరెవరూ రెచ్చగొట్టొద్దని నా మనవి. నేను నమ్మిన దేవుడు యేసయ్య.. సమాధాన కర్త. నా బిడ్డ సమస్యలకు పరిష్కారం ఇస్తాడని నా నమ్మకం. ఇటీవల వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, ఇతరులు అందరూ.. వాళ్లు మాట్లాడుతున్నది వాళ్లు ప్రేమించే వైఎస్సార్ గురించి అని మరిచి, తీస్తున్నది ఆయన కుటుంబ పరువు అని స్పృహ లేకుండా, ఎన్నో అసత్యాలు చెప్పారు. వైఎస్సార్ బ్రతికి ఉండగానే ఆస్తులు పంచేశరు అని అన్నారు. ఇది అవాస్తవం. వైఎస్సార్ పిల్లలు ఇద్దరూ పెరుగుతున్న రోజుల నుంచీ కొన్ని ఆస్తులు పాప పేరు మీద, అలాగే కొన్ని ఆస్తులు జగన్ పేరు మీద పెట్టారు.. ఇది ముమ్మాటికీ ఆస్తులు పంచడం కాదు. విజయసాయిరెడ్డి గారు ఆడిటర్ గా ఉన్నారు కాబట్టి ఆయనకు అన్నీ తెలుసు. వైవీ సుబ్బారెడ్డి ఈ ఇంటి బంధువుగా ఎంవోయూపై సాక్షి సంతకం చేశారు. అయినా.. మీడియాలో అవాస్తవాలు మాట్లాడటం నాకు చాలా బాధ కలిగించింది. వీరు ఇద్దరూ నా పిల్లలు. వీరిని నేను, వైఎస్సార్ గారు ఎంతో అపురూపంగా ప్రేమగా పెంచుకున్నాం. అమ్మగా నాకు ఇద్దరూ సమానమే. అలాగే రాజశేఖర్ రెడ్డి గారి మాటా సమానమే. ఆస్తులు కూడా ఇద్దరికీ సమానమే అన్నది నిజం. నలుగురు చిన్నబిడ్డలకు సమానంగా ఉండాలన్న వైఎస్సార్ గారి ఆజ్ఞ నిజం. ఆస్తులు వృద్ధిలోకి తేవడంలో జగన్ కష్టం ఉందనేది నిజం. కానీ.. అన్ని ఆస్తులు కుటుంబ ఆస్తులే అన్నది నిజం. బాధ్యతగల కొడుకుగా కుటుంబ ఆస్తులను జగన్ సంరక్షించాలి అన్నది కూడా నిజం. రాజశేఖర్ రెడ్డి గారు మన మధ్య నుంచి వెళ్లిపోయిన తర్వాత.. 2009 నుంచి 2019 వరకూ 10 ఏళ్లు కలిసే ఉన్నారు. డివిడెండ్ రూపంలో జగన్ వాటా తీసుకొని, 200 కోట్లు పాప భాగానికి ఇచ్చారు. ఎంవోయూ ప్రకారం జగన్ 60 శాతం, పాపకు 40 శాతం. 2019లో సీఎం అయిన తర్వాత... డివైడ్ అవ్వాలని ఇజ్రాయెల్ లో జగన్ ప్రపోజల్ పెట్టారు. పిల్లలు పెద్దవాళ్లు అయ్యారు.. నాకు అల్లుళ్లు వస్తారు.. నీకు అల్లుడు, కోడలు వస్తారు.. మనం కలిసి ఉన్నట్లు వాళ్లు కలిసి ఉండకపోవచ్చు కాబట్టి విడిపోదాం అన్నాడు. ఆ తర్వాత విజయవాడలో నా సమక్షంలో ఆస్తులు ఇవి జగన్ కి, ఇవి పాపకు అని అనుకున్నారు. 2019లో అప్పుడు రాసిన ఎంవోయూనే ఈ ఎంవోయు. హక్కు ఉంది కాబట్టే పాపకి 200 కోట్లు ఇచ్చారు. అవి పాపకు జగన్ గిఫ్ట్ గా ఇస్తున్నవి కాదు.. బాధ్యత్తుగా ఇస్తున్నవి. షర్మిలమ్మను బిజినెస్ లో ఇన్వాల్వ్ చేయలేదు. అయినా షర్మిలమ్మ పాలిటిక్స్ లో జగన్ చెప్పినట్లు చేసింది. జగన్ కోసం నిస్వార్థంగా కష్టపడింది. జగన్ అధికారంలోకి రావడానికి పాప ఎంతో కృషి చేసింది. జన్మనిచ్చిన ప్రతీ తల్లితండ్రులకు బిడ్డలు అందరూ సమానమే. ఒక బిడ్డ ఇంకో బిడ్డకు అన్యాయం చేస్తుంటే చూసి తట్టుకోవడం చాలా కష్టం. తల్లిగా, అన్యాయం జరిగిన బిడ్డ పక్షాన్న ఉండి మాట్లాడటం నా విధి, నా ధర్మం. ఇంతమంది పెద్ద మనుషులు చెప్తున్న అబద్ధాల మధ్య నిజం తెలియాలనే ఇన్ని విషయాలు చెప్పల్సి వచ్చింది. వాస్తవాలు ఇవే అయినప్పటికీ... వాళ్లు ఇద్దరూ అన్నా చెల్లెళ్లు.. ఇది వాళ్లిద్దరి సమస్య.. ఈ సమస్యను వారే పరిష్కరించుకుంటారు.

## షర్మిలపై అధిష్ఠానం ఆగ్రహం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కాంగ్రెస్ పీసీసీ చీఫ్ షర్మిల వ్యవహారం.. కాంగ్రెస్ పార్టీలో ఆసక్తిగా మారిన విషయం తెలిసిందే. పార్టీని బాగు చేస్తారని, ఓటు బ్యాంకును పెంచుతారని, పడిపోయిన పార్టీని నిలబెడతారని భావించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏరికోరి షర్మిలను పార్టీలోకి తీసుకుం ది. వైఎస్ వారసత్వాన్ని, ఆయన సింపతీని తమకు అనుకూలంగా మారుస్తారనికూడా ఆశలు పెట్టుకుంది. అయితే.. అనుకు న్న విధంగా షర్మిల దూకుడు చూపించలేకపోతున్నారు. కేవలం సొంత అజెండాను ఏర్పాటు చేసుకుని ముందుకు పోతున్నా రు. ఈ విషయంపై సీనియర్ నాయకులు, ముఖ్యంగా అధిష్టానంతో టచ్‌లో ఉన్న నాయకులు ఈ విషయాన్ని తప్పుబడుతున్నారు. ఎందుకంటే.. వైఎస్ రాజశేఖరరెడ్డి వారసత్వం.. అంటే.. కేవలం మాటలతో వచ్చేది కాదు. ఆయన లేనిలోటును ప్రజలకు తీర్చే నాయకత్వం అవసరం. ఈ విషయంలోనే జగన్ సంక్షేమ పథకాలను ఎక్కువగా అమలు చేసి.. వైఎస్ వారసత్వాన్ని తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేశారు. కానీ, ఎన్నికల్లో ఆయనకు మించి హామీలు గుప్పించిన కూటమి వైపు ప్రజలు మొగ్గు చూపారు. ఇప్పుడు అంతకు మించి అన్నట్టుగా షర్మిల వ్యూహాత్మకంగా అడుగులు వేయాల్సి ఉంది. కానీ, ఆమె ఈ విషయాన్ని వదిలేశారు. కేవలం అన్నను టార్గెట్ చేయడం ద్వారా.. ఏదో సాధించాలని అనుకున్న విషయం క్షేత్రస్థాయిలో ఎక్కువగా ప్రచారం అవుతోంది. ఈ నేపథ్యానికి తోడు తాజాగా వెలుగులోకి తీసుకువచ్చిన ఆస్తుల వివాదం మరింతగా ఆమెను ఇబ్బంది పెట్టింది. వ్యక్తిగతంగా ఆమె సాధించింది ఏమైనా ఉంటే ఉండొచ్చు. కానీ, పార్టీ పరంగా మాత్రం.. వైఎస్‌ను రోడ్డున పడేసినా.. ఎందుకు మౌనంగా ఉన్నా రన్న వాదన వినిపిస్తోంది.

## అమరావతి, విశాఖల్లో కొందామన్నా భూమి కరువు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో గత ఐదేళ్లలో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా పడకేసింది. అనేక మంది వ్యాపారులు హైదరాబాద్ సహా పలు నగరాలకు వలస పోయారు. ఇక, అప్పటికే ప్రారంభించిన నిర్మాణాలను కూడా నిలుపుదల చేసుకునే పరిస్థితి తలెత్తింది. వైసీపీ హయాంలో ఇసుక కొరత.. ఇతర ముడి సరుకుల ధరలు కూడా ఆకాశానికి ఎగబాకడంతో నిర్మాణ రంగం కుదేలైంది. ఫలితంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం నానా తిప్పలు పడే పరిస్థితి వచ్చింది. ఇక, ఇప్పుడు కూటమి సర్కారు వచ్చిన తర్వాత.. మరోసారి రియల్ ఎస్టేట్ పుంజుకుంది. గత నాలుగు మాసాల కాలంలో కూటమి సర్కారు ఇచ్చిన ఫ్రీహ్యాండ్‌తో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తిరిగి ఏపీకి చేరుకు న్నారు. ప్రధానంగా రాజధాని నిర్మాణం విషయంలో సర్కారునిలకడైన నిర్ణయం తీసుకోవడం.. అమరావ తిలో నిర్మాణాలను తిరిగి ప్రారంభించడం, కేంద్రం నుంచి కూడా.. ఆర్థిక సాయం లభిస్తుండడంతో వచ్చే మూడేళ్లలోనే అమరావతి నిర్మాణం దాదాపు 50 శాతం పూర్తవుతుందన్న అంచనా వుంది. దీంతో అమరావతిలో ఇప్పుడు రియల్ బూమ్ మరోసారి పుంజుకుంది. దీంతో ఇక్కడ ఎగువ మధ్య తరగతి వారు కూడా భూములు, ఫ్లాట్లుకొనుగోలు చేసేందుకు ఎక్కడా ఖాళీ లేక పోవడం గమనార్హం. అంతేకాదు.. ఉన్నా కూడా పోటీ ఎక్కువగా ఉంది. డబుల్ బెడ్ రూమ్ ఫ్లాటు, నిర్మాణంలో ఉండగానే 70 నుంచి 80 లక్షల మధ్య ఉన్నాయి. ఇక, నిర్మాణం పూర్తి చేసుకున్నవి 85 లక్షలకు తగ్గడం లేదు. విల్లాలు 3 నుంచి 5 కోట్ల వరకు పలుకుతున్నాయి. ఇక, విశాఖలోనూ ఇలానే పరిస్థితి నెలకొంది. విశాఖ విషయంలోనూ కూటమి సర్కారు నిలకడైన నిర్ణయం తీసుకోవడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. దీనిని ఐటీరాజధానిని చేయాలని, ఆర్థిక రాజధానిని చేయాలని తలపోస్తున్న నేపథ్యంలో రియల్ బూమ్ పుంజుకుంది. పైగా పెట్టుబడిదారులు మళ్లీ విశాఖకు వస్తున్నారన్న సంకేతాలు వస్తున్నాయి.

## వైసీపీ జీవోలు

ప్రజల ముందు పెడతామని కూడా అప్పట్లో చంద్రబాబు ప్రకటించారు. ఇప్పుడు అదే పని చేస్తున్నారు. వైసీపీ హయాంలో 2021-24 మధ్య కాలంలో ఇచ్చిన జీవోల్లో కొన్నింటిని మాత్రమే ఆన్‌లైన్ చేసి.. మరికొ న్నింటిని దాచేసిన జీవోలను ఇప్పుడు వెలుగులోకి తీసుకువస్తున్నారు. వీటిని యథాతథంగా గవర్నమెం ట్ ఆర్డర్ ఇష్యూ రిజిస్టర్(జీవోఐఆర్)లో అప్ లోడ్ చేయనున్నారు. తద్వారా.. వైసీపీ హయాంలో తీసుకు న్న రహస్య నిర్ణయాలు ఇప్పుడు వెలుగులోకి వస్తాయి. ప్రజలకు తెలుస్తాయని కూటమి ప్రభుత్వం చెబు తోంది. ఇక, వైసీపీ వాదన వేరేగా ఉంది. కొన్నికొన్ని జీవోలను ప్రజల సమక్షంలో పెట్టాల్సిన అవసరం లేదని, గోప్యత పాటించవచ్చని చెబుతుండడం గమనార్హం. అందుకే.. తాము కొన్ని జీవోలను బహిరంగ పరచలే దని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. ఇక, దేశవ్యాప్తంగా ఉన్న ప్రబుత్వాలు కూడా.. కొన్ని జీవోలను బయట పెడతాయి.. మరికొన్నింటిని దాచి పెడతాయి. ఇది కామన్‌గా జరిగే ప్రక్రియే. ఇలా చేసేందుకు ప్రభుత్వాలకు అవకాశం, సదుపాయం కూడా ఉంది. కేంద్ర ప్రభుత్వం కూడా. కొన్ని జీవోలనే అందుబాటులో ఉంచుతుంది. మరికొన్నింటిని పక్కన పెడు తుంది. ఇక, ఇప్పుడు వైసీపీ హయాంలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన జీవోలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టడం ద్వారా.. ఇది రాజకీయంగా వైసీపీని మరింత ఇరుకున పెట్టే ఉద్దేశం ఉందన్నది స్పష్టమవుతోంది. కానీ, ఇదిసరైన విధానం అయితే కాదు. ఎందుకంటే.. గతంలో తుందుర్రు ఆక్వాఫ్యాక్టరీకి సంబంధించి.. టీడీపీ ఇచ్చిన రహస్య జీవో వ్యవహారంపై వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నానా రచ్చ చేసింది. కానీ, 2019లో అధికారంలోకి వచ్చాక.. ఆ జీవోను బయట పెట్టే అవకాశం ఉన్నా.. చేయలేదు. ఇది ప్రభుత్వాల విజ్ఞత. అంతే! కానీ, ఇప్పుడు చంద్రబాబు పారదర్శకత కోరుతున్నారో.. లేక రాజకీయం కోరుకుంటున్నారో.. మొత్తానికి వైసీపీ ఇచ్చిన రహస్య జీవోలు బయట పెడుతున్నారు. తద్వారా కొత్త సంప్రదాయానికి అయితే.. చంద్రబాబు శ్రీకారం చుడుతున్నారనే చెప్పాలి.

## మానవ సేవే మాధవ సేవగా
# భావించండి

**జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్**




**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అమలాపురం, అక్టోబర్ 29: మానవ సేవేమాధవ సేవగా భావించి మానవత్వంతో స్వచ్ఛంద సేవ, వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని ప్రత్యేక చొరవతో చురుకుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అంకిత భావంతో సేవలందించాలని కోనసీమ జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బ్రాంచ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సమావేశం సభ్య లతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక వాతావరణ సంక్షోభం, మానవ అత్యవసర పరిస్థి తులు విపత్తులో చిక్కుకున్న శరణార్థులకు దయతో కూడి న సేవలను రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అందించాలని బాధి తుల మన్ననలు పొందాలని కార్యవర్గానికి సూచించారు. ఆహార కొరత, ప్రకృతి వైపరీ త్యాలు అంటు వ్యాధులతో అగ్ని ప్రమాదాలతో బాధపడు తూ ఉన్న పేద ప్రజానీకానికి సహాయం చేయుటలో క్రియా శీలకంగా రెడ్ క్రాస్ సేవలు ఉండాలని సూచించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రధాన దృష్టి రక్తాన్ని సేకరించి ప్రాణదానం చేయడం, శరణా ర్థులకు మానవతా దృక్పథం తోసేవలు అందించడంలో కార్యవర్గం పూర్తి సమన్వ యంతో పనిచేస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలలో స్వచ్ఛంద సేవలు అనే విలు వలకు కట్టుబడి సమాజ హితం కోసం రెడ్ క్రాస్ కార్యవ ర్గం పని చేయాలని సూచిం చారు. రెడ్క్రాస్ సేవల ద్వారా స్వీయ అవగాహన పెంపొం దించుకోవాలన్నారు. ప్రస్తుత తరం తరువాతి తరం మను గడకు అవసరమైన సాంకేతిక తను గురించి తెలియజేయ డం ద్వారా యువతలో ఆత్మ విశ్వాసం, విచక్షణ శక్తిని పెం పొందించాలన్నారు. చిన్ననా టి నుండి సేవా భావ%శీ% అల వర్చేందుకై జిల్లా విద్యా శాఖ అధికారి వారి ద్వారా జూని యర్ రెడ్ క్రాస్ సొసైటీలను విద్యార్థినీ విద్యార్థులతో నియమించడం జరుగు తుందన్నారు. యూత్ రెడ్ క్రాస్ సొసైటీలను కోఆర్డినే టర్ను నియమించి ఏర్పాటు చేయాలన్నారు. స్థానికంగా శిధిలమై ఉన్న రెడ్ క్రాస్ భవన స్థానే నూతన భవనానికి మం జూరైన నిధులతో నిర్మాణాని కి సహకారం అందించడం జరుగుతుందన్నారు.కొత్తపేట మండలం పలివెల గ్రామంలో ఉన్న స్థలంలో రక్త నిధి కేంద్రం ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రాథమిక చికిత్స వైద్య విధానాలు పాఠశాల కళాశాలలో విద్యార్థిని విద్యా ర్థులకు నేర్పించాలని సూచిం చారు తెలిపారు. రాష్ట్ర రెడ్ క్రాస్ నుండి మంజూరైన సం చార వైద్యవాహనం 104 సంచార వైద్య సేవలు తరహాలోనే వైద్య సేవలు అవసరాలు ఎక్కువగా ఉన్నచోట్ల వైద్యులు ఔషధాలు అందుబాటులో ఉన్న ఈ యొక్క సంచార వాహనాన్ని ఏర్పాటు చేయాలని రెడ్ క్రాస్ చైర్మన్ కు సూచించారు. ఇకపై రెండు మాసాలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామన్నారు సఖినేటిపల్లి లాకులు వద్ద గోదావరి హెడ్ వర్క్స్ నిరుపయోగంగా ఉన్న క్వార్టర్ల పాత భవనాలు రెడ్ క్రాస్ సేవల కొరకు వినియోగించు కునేందుకు సంప్రదింపులు జరుపుతామని తెలిపారు. ఖాళీ అయిన జిల్లా కార్యదర్శి ఎంపిక కొరకు ముగ్గురు పేర్లు ప్రతిపాదిస్తే అందులో ఒకరిని ఎంపిక చేయడం జరుగుతుం దన్నారు. అధ్యక్షులు కోరు కొండ సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక జిల్లా రెడ్ క్రాస్ యూనిట్ ను ముందంజ లో నిలవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రస్తుతం 432 మంది సొసైటీలో జిల్లా వ్యాప్తంగా సభ్యులుగా ఉన్నారన్నారు. మహాప్రస్థానం వాహన నిర్వహణకు సిబ్బంది నియమకానికి మార్గదర్శకాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ వారిని కోరారు. ఈ కార్యక్ర మం లో జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతి రాజు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మందుగుండు సామాగ్రిపై చిన్న పాటి నిర్లక్ష్యాన్ని కూడా సహించేది లేదు

**ఇళ్ళల్లో బాణసంచా సామాగ్రి నిల్వ చేస్తే కఠిన చర్యలు**

**నిస్సందేహంగా కేసులు నమోదు చేస్తాం**

**ఎక్కడైనా నిల్వలను గుర్తిస్తే చుట్టుపక్కల వారు సమాచారం అందివ్వాలి**

**సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం**

**అల్లవరం ఎస్సై హరీష్ కుమార్**



**అల్లవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** జనావాసాలు మధ్య ఎవరైనా స్వంతానికి మతాబులు, సిచ్చు బుడ్లు తదితర చిన్న వైన పెద్దవైన ఎటువంటి సామాగ్రి తయారీ,నిల్వ ఉంచిన ప్రమాదమే , వెంటనే తమకు సమాచారం ఇవ్వండి, మనకెందుకులే అనుకుంటే పక్కింటి ఇళ్లకే పెను ప్రమాదం ఏర్పడుతుందనే విషయాన్ని గుర్తించు కోవాలన్నారు. జనావాసాల మధ్య చిన్న పాటి నిల్వాలు ఉంచినా కేసులు నమోదు తప్పదు, మీ పరిసర ప్రాంతాల్లో నిల్వలు ఏమైనా గుర్తిస్తే సమీప ప్రజలు తనకు సమాచారం ఇవ్వండి (అల్లవరం ఎస్సై 9490760764 లేదా డైల్ 112)కి సమాచారం ఇచ్చిన వారి పేర్లను పూర్తి గోప్యంగా ఉంచుతామన్నారు. ఫైర్ సేఫ్టీ నిబం ధనలు పాటిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన స్థలాల్లో తప్ప ఇంకెక్కడా అమ్మకాలు సాగించకూడ దన్నారు. ప్రజలు ప్రతిఒక్కరుతగిన జాగ్రత్తలు పాటిస్తూ అనందకరంగా దీపావళి పండుగను జరుపుకోవాలి అల్లవరం ఎస్సై హరీష్ కుమార్ తెలిపారు.

## అనధికార మందు గుండు
# సామగ్రి తయారీపై చర్యలు

**జిల్లా ఎస్పీ శ్రీనివాస్**



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లాలో ఎక్కడైనా అనధికార మందుగుండు సామాగ్రి, బాణాసంచా తయారీ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీనివాస్ హెచ్చరించారు.మండపేట మండలం ఏడిద లో జరిగిన బాణాసంచా ప్రమాద ఘటన స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ జిల్లా లో ఎక్కడైనా అక్రమ మందు గుండు తయారీ ఉంటె పోలీసుల దృష్టి కి తీసుకురావాలని కోరారు.ఏడిద ఘటన లో గ్రామానికి చెందిన కొల్లు వేంకట కృష్ణ మృతి చెందినట్లు చెప్పారు. భార్య పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు.ఈ సంఘటన పై విచారణ కు ఆదేశించారు. రామచంద్రపురం డిఎస్పీ బి రామకృష్ణ, మండపేట రూరల్ సీఐ పీతల దొర రాజు, రూరల్ ఎస్ ఐ సురేష్ బాబు ఆయన వెంట ఉన్నారు.

## జయలక్ష్మి కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులకు
# రాబోతున్న మంచి రోజులు

**సిటీ ఎమ్మెల్యే వనమాడి**



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనుచరుడు బిల్లింగ్ కూడా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనేక అక్రమాలకు పాల్పడి జయలక్ష్మి సభ్యులను అనేక విధాలుగా హింసించారు. జయలక్ష్మి బ్యాంకు సంబంధించిన ఆస్తులన్నీ జప్తు చేసి న్యాయం చేస్తాం. ఎస్సీ జడ్ లో కూడా జయలక్ష్మి బ్యాంకు సంబంధించి భూములు ఉన్నాయి. చెల్లించాల్సింది 380కోట్లు, బ్యాంకు ఆస్తులు 700 కోట్లు. హైదరాబాదులో కూడా ఆస్తులు ఉన్నాయి. కూటమి ప్రభుత్వంలో అందరికీ న్యాయం చేస్తాం.సభ్యులందరూ సంతోషంగా ఉండండి.ఎంతోమంది సభ్యులు చనిపోయారు, మరింత ముందు సభ్యులు అనారోగ్యం పాలయ్యారు. నూతన పాలకవర్గం చైర్మన్ త్రినాధరావు కృషి చేస్తున్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి
# సమస్యలు పరిష్కరిస్తా

**సీతానగరం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరణ : ఎమ్మెల్యే బత్తుల**



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రజలకు అందు బాటులో ఉండి సమ స్యలు త్వరిత గతిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బత్తుల అన్నా రు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ఎంపిడిఓ కార్యాల యంలో రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఉదయం 11.00 గంటల నుండి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన జనసైనికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజల స్థానిక సమస్యలను ఎమ్మెల్యే బలరామకృష్ణ దృష్టిలో పెట్టడంతో కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక విధానంలో ఎటువంటి జాప్యం గాని అవకతవకలు గాని జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ట్రాక్టర్ల ద్వారా ఇసుక తీసుకువెళ్ళేవారు అతి వేగంతో ట్రాక్టర్లను నడపవద్దని, ఇసుక లోడ్ చేసిన తర్వాత పైన టార్పాలిన్ కవర్ తో కప్పివేయడం ద్వారా మీ వెనుక వచ్చే వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ఉంటుందని, ఎవరైనా ప్రభుత్వ విధానాలను అతిక్రమించినట్టు నా దృష్టికి వస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరికొన్ని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే బత్తుల సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యాలయం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బకాయి జీతాల కోసం
# క్లాప్ డ్రైవర్ల ధర్నా



**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** క్లాప్ వాహనం డ్రైవర్ల బకాయి జీతాలు చెల్లిం చాలని మంగళవారం మున్సి పల్ ఆఫీస్ వద్ద ధర్నా కార్య క్రమం చేపట్టారు. ఈ ధర్నా లో క్లాప్ వాహన డ్రైవర్స్ యూని యన్ గౌరవాధ్యక్షులు పలివెల వీరబాబు, సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ పాల్గొని మాట్లాడారు. పండగ సమయంలో కూడా కార్మికుల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితిని మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ తెచ్చిపెట్టడం దారుణమన్నారు. తమ కుటుంబాన్ని పోషించు కోవడం కోసమే నెలంతా పని చేస్తారని, ఆవిధంగా చేసిన పనికి 3 నెలలుగా జీతాలు చెల్లించక పోవడం ఘోరాతి ఘోరమని అన్నారు. గత మూడు రోజులుగా విధులను బహిష్కరించి వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరి కాదన్నారు. మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మేడిశెట్టి వెంకటరమణ క్లాప్ డ్రైవర్ల ధర్నాకు మద్దతు తెలిపారు. ధర్నా శిబిరానికి వచ్చిన ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీచరణ్ కాంట్రా క్టర్‌తో మాట్లాడి వారం రోజుల్లో జీతాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్మికుల విధుల బహిష్కరణపై పునరాలోచన చేయాలని కోరారు. అనంతరం యూనియన్ నాయకులు ఇదే అంశంపై చర్చించారు. జీతాలు తమ బ్యాంకు ఖాతాల్లో పడేంత వరకూ ఉద్యమాన్ని కొనసాగిం చాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు సంతోష్, ఇస్మాయిల్, విక్టర్, కొండబాబు, శివశంకర్, గంగాధర్, అరుణ్‌కుమార్, సూరిబాబు, భైరవ స్వామి, దుర్గాప్రసాద్, దుర్గ బాబు పాల్గొన్నారు.

## హవ్వ ...అన్నవరంలో
# విమానాశ్రయం సాధ్యమేనా ?!

**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** దున్నపోతు ఈనింది అంటే దొడ్లో కట్టేయండి అన్న చందంగా వుంటుంది ఒక్కోసారి ప్రభుత్వ అధికారుల వైఖరి.. ప్రభుత్వ నిర్ణయం. జగన్ ప్రభుత్వ పాలనలో అక్కడ విమానాశ్రయం, ఇక్కడ ఎయిర్ పోర్ట్ అంటే సోషల్ మీడియాలో వెక్కిరించారు. మీమ్స్ చేసారు. వేళాకోళం అడారు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా శ్రీకాకుళం జిల్లా మూలపేట దగ్గర ఎయిర్ పోర్ట్, తూర్పుగోదావరి జిల్లా అన్నవరం దగ్గర ఒకటి, పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం దగ్గర ఇంకోటని కొందరు పెద్దలు అంటున్నారు. ఇప్పుడు నిర్మిస్తున్న విశాఖ భోగాపురం ఎయిర్ పోర్టు శ్రీకాకుళంకు 50 కిలోమీటర్ల దూరం. పోనీ మూల పేటకు 100 కిలో మీటర్ల దూరం అనుకున్నా, శ్రీకాకుళానికి కూడా మూలపేట 50 కిలో మీటర్ల దూరం అవుతుంది. పోనీ ఇటు బొబ్బిలి, పాలకొండ ప్రాంత ప్రజలకు ఏమైనా దగ్గరా అంటే అదీ కాదు. మరి దేనికి ? పోర్ట్ ఎగుమతులకా? లేక పోర్టుకు వచ్చే పారిశ్రామికవేత్తల ప్రయివేట్ జెట్‌ల కోసమా ? అన్నవరం – తుని మధ్య విమానాశ్రయం అంటున్నారు. ఇది దేనికి ? అన్నవరం నుంచి రాజమండ్రికి మహా అయితే 70 కిలోమీటర్లు. కాకినాడ నుంచి రాజమండ్రికి అంతే దూరం. అనకాపల్లి నుంచి భోగాపురం ఎయిర్ పోర్ట్ ఎంత దూరంలో వుందో, అన్నవరం ఎయిర్ పోర్ట్ అంతే దూరంలో వుంటుంది. ఇటు అటు కాకుండా మరి దేనికోసం? ఎవరి కోసం? అంటే.. అన్నవరం సమీపంలో నిర్మిస్తున్న అరబిందో ఫార్మా సెజ్, దివీస్ ల్యాబ్, పోర్టుల కోసం కదా? ఇప్పుడు ఈ సంస్థల ప్రతినిధులు కావచ్చు, పెద్దలు కావచ్చు దేశంలోని ఏ విమానాశ్రయం నుంచి అయినా రాజమండ్రి వరకు తమ ప్రయివేట్ జెట్లో వచ్చి, అక్కడ నుంచి అరబిందో ఫార్మా సెజ్, దివీస్ ల్యాబ్, పోర్టుల వద్దకు రావాలంటే గంటకు పైగా రోడ్డు ప్రయాణం చేయాల్సి వస్తోంది. అదే అన్నవరం దగ్గర ప్రభుత్వ ఖర్చుతో ఎయిర్ పోర్ట్ నిర్మించేస్తే, తమ ప్రయివేట్ జెట్ లతో హ్యాపీగా వాడేసు కోవచ్చు. పేరుకు ప్రభుత్వ విమానం రోజుకో ఒకటీ అరా నడిస్తే నడుస్తుంది లేదంటే అదీ కూడా లేదు. కానీ, అరబిందో ఫార్మా సెజ్, దివీస్ ల్యాబ్, పోర్టుల పెట్టుబడిదారీ బడా పారిశ్రామిక వేత్తలు మాత్రం యధేచ్ఛగా ప్రయాణించడానికి ప్రభుత్వ పరంగా మార్గం సునాయాసంగా, ఆయాచితంగా సుగమం అవుతుంది. అన్నవరం చుట్టు పక్కల ఉన్న పంట పొలాలు అన్నీ సస్యశ్యామలం కావాలని ఎప్పుడో 1960ల్లో పంపా జలాశయాన్ని భారీగా నిర్మించా రు. అలాగే పోలవరం కాలువను కూడా ఇక్కడ దాకా తెచ్చారు. ఇప్పుడు 800 ఎకరాల పొలాలు అన్నవరం ఎయిర్ పోర్టుకు పోతే మరి రిజర్వాయర్ ఎందుకు? పోలవరం సాగునీటి పథకం ఎందుకు ? ఇక్కడ కూడా ఓ కుట్ర వుందని వినిపిస్తోంది. ఇప్పుడు ఈ సెజ్ లు, ల్యాబ్ లు, వీటి చుట్టూ వున్న పొలాలు మాయం చేస్తే నీళ్లన్నీ మిగులు. అప్పుడు అ నీళ్లు అన్నీ హ్యాపీగా ఈ పరిశ్రమలు వాడేసు కోవచ్చు. లేదంటే వారికి నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయి. అంటే ఇటు అందుబాటులో తమ ప్రయివేట్ జెట్ లకు ప్రభుత్వ ఖర్చుతో ఎంచక్కా విమానాశ్రయం నిర్మించడం, అదే సమయంలో వ్యవసాయం లేకుండా చేసి, అ నీళ్లను అరబిందో ఫార్మా సెజ్, దివీస్ ల్యాబ్, పరిశ్రమలకు మళ్లించేయడం తప్ప అన్నవరంలో విమానాశ్రయం నిర్మించడం వల్ల కనుచూపు మేరలో ఏ ఉపయోగం కనిపించడం లేదు. హిందూ సంప్రదాయ సనాతనవాదులు ఇక్కడ ఇంకో సంగతిని గమనించాలి. అన్నవరం అలయానికి కూతవేటు దూరంలో విమానాశ్రయం నిర్మిస్తే, ఆ తదుపరి శ్రీసత్యనారాయణ స్వామి రాజ గోపురం మీద నుంచి విమానాలు ఎగురుతాయి. ఫరవాలేదా మరి? నిజంగా తూర్పు గోదావరిలో మరో విమానాశ్రయం నిర్మించాలని అనుకుంటే ఎప్పటి నుంచో కావాలని అడుగుతున్న కోనసీమ వాసులకు అందుబాటులో అ ప్రాంతంలో ఇవ్వాలి తప్ప, అన్నవరం తుని మధ్య ఇక్కడ ఎందుకు? ఎందుకంటే పైన చెప్పుకున్న కారణాల వల్లే అనుకోవాలి. పైగా ఇక్కడ అయితే పంట భూములు మాయం అవుతాయి. కానీ అదే కోనసీమ దగ్గర ఉప్పుటేరు భూములు, బంజరు భూములు వున్నాయనే వాదన కూడా ఇక్కడ గమనించాలి. అబ్బే ఇవన్నీ మాకు వద్దు... తెర వెనుక అజెండా వేరు. తెర ముందు చెప్పే అజెండా వేరు అంటే అమాయక ప్రజలు ఏంజేయగలరు ?. దేశం మొత్తానికి విమానయాన శాఖా మంత్రి మన అంధ్రుడే. అన్నవరం – తుని మధ్య విమానాశ్రయం ఏర్పాటు సాధ్యా, అసాధ్యాలను, ఆవశ్యకతను మన మంత్రే తొలుత లోతుగా ఆలోచించాలి.



అరబిందో ఫార్మా సెజ్, దివీస్ ల్యాబ్,



# పండగ కంటే ప్రాణం ముఖ్యం

## సిఐ అశోక్‌కుమార్

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** దీపావళి టపాసులు అమ్మకందార్లు ప్రభుత్వం సూచించిన అని నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. మంగళవారం నాడు రామచంద్రపురం స్థానిక కృత్తి వేంటి పేర్రాజు పంతులు కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దీపావళి దుకాణాల సముదాయాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఫైర్ ఆఫీసర్ నాగేశ్వరరావు, పోలీసు మరియు ఫైర్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ప్రతి దుకాణం వద్ద ఇసుక నీరు , అగ్నిమాపక పరికరం తప్పకుండా ఉండాలని హెచ్చరించారు.



### బెంగళూరు అలిమ్కో ఆధ్వర్యంలో

# దివ్యాంగులకు స్క్రీనింగ్ క్యాంపు

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం మండలం ఎంఈఓ ఆఫీసు నందు సోమవారం మరియు మంగళవారం రోజుల్లో దివ్యాంగులకు 0 నుండి 18 సంవత్సరం వయసులో గల దివ్యాంగులకు ఉపకారణాలు అందించుట కొరకు బెంగళూరు అలిమ్కో వారు స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, ఎఎంఓ రాంబాబు, మరియు జిల్లాలో అన్ని మండలాల ఐఈఆర్టీలు, రామచంద్ర పురం మండలం విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### చిన్నపాటి నిర్లక్ష్యాన్ని కూడా

# సహించేది లేదు : సిఐ దొరరాజు

- ఇళ్ళల్లో సామాగ్రి నిల్వ చేస్తే కఠిన చర్యలు
- నిస్సందేహంగా కేసులు నమోదు చేస్తాం
- ఎక్కడైనా నిల్వలను గుర్తిస్తే చుట్టుపక్కల వారు సమాచారం అందివ్వాలి
- సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం





**మండపేట రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** జనావాసాలు మధ్య ఎవరైనా స్వంతానికి మతాబులు,సిచ్చు బుడ్లు తదితర చిన్న వైన పెద్దవైన ఎటువంటి సామాగ్రి తయారీ, నిల్వ ఉంచిన ప్రమాదమే, వెంటనే తమకు సమాచారం ఇవ్వండి మన కెందుకులే అనుకుంటే పక్కింటి ఇళ్లకే పెను ప్రమాదం ఏర్పడుతుందనే విషయాన్ని గుర్తించుకోవాలని సిఐ దొరరాజు తెలియజేసారు. జనావాసాల మధ్య చిన్న పాటి నిలలు ఉంచినా కేసులు నమోదు తప్పదు,మీపరిసర ప్రాంతాల్లో నిల్వలు ఏమైనా గుర్తిస్తే సమీప ప్రజలు తనకు సమాచారం ఇవ్వండి సీఐ 94407 96537 లేదా 112 డయిల్ నెంబర్ కి సమాచారం ఇచ్చిన వారి పేర్లను పూర్తి గోప్యంగా ఉంచుతామన్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన స్థలాల్లో తప్ప ఇంకెక్కడా అమ్మకాలు సాగించకూడదన్నారు. ప్రజలు ప్రతిఒక్కరుతగిన జాగ్రత్తలు పాటిస్తూ అనందకరంగా దీపావళి పండుగను జరుపుకోవాలని సూచించారు.

# పేలుడులో గాయపడిన బాధితులను పరామర్శించిన మంత్రి సుభాష్



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మండలం ఏడిద గ్రామంలో సోమవారం జరిగిన దీపావళి సామాగ్రి పేలుడు ఘటనలో ఓ వ్యక్తి మృతి చెంది,మరో ఇద్దరు గాయపడటం పట్ల రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంగళవారం ఉదయం పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై మంత్రి ఆరా తీశారు. వైద్యులు మెరుగైన సహాయం అందిస్తున్నారని,త్వరగా కోలుకుంటారని మంత్రి సుభాష్ ధైర్యం చెప్పారు. అనంతరం బాధితులకు అందుతున్న వైద్య సేవలు పై ఆసుపత్రి వైద్యులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన కొల్లు వెంకట కృష్ణ భార్య జయశ్రీను,మరో బోటు ప్రమాదంలో విద్యుత్ షాక్‌తో గాయపడిన మల్లాడి శ్రీనును మంత్రి సుభాష్ పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే మంత్రి తక్షణం స్పందించి బాధిత కుటుంబ సభ్యులతో గత రాత్రి టెలిఫోన్ ద్వారామాట్లాడి ధైర్యం చెప్పారు. ఆపదలో, కష్టకాలంలో ఉన్న తమకు,ఓదార్పు,ధైర్యం చెప్పిన మంత్రి సుభాష్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ దీపావళి పండుగ నేపథ్యంలో ప్రజలు మందుగుండు సామాగ్రితో అప్రమత్తంగా ఉండాలని వుండాలని కోరారు. సంతోషంగా జరుపుకొనే దీపావళి పండుగ ఒక



కుటుంబంలో విషాదం నెలకొల్పడం చాలా బాధాకరం అన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని, దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి సుభాష్ వెంట ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఇన్చార్జ్ సూపర్ రింటెండెంట్ శ్రీనివాసన్,సి ఎస్ ఆర్ ఎమ్ ఓ అనిత, జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లావణ్య, డాక్టర్ శివకుమార్, హెల్త్ ఇన్స్పెక్టర్ సువర్ణ రాజు తదితరులు ఉన్నారు.

# ఘనంగా తెదేపా మండల అధ్యక్షుడు దంతులూరి శీను రాజు పుట్టినరోజు వేడుకలు

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అంబాజీపేట మండల తెలుగుదేశం అధ్యక్షులు దంతులూరి శీను రాజు పుట్టినరోజు వేడుకలను అంబాజీపేట మండల తెలుగుదేశం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి. గన్నవరం నియోజకవర్గం తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని దంతులూరి శీను రాజుకి పుట్టినరోజు శభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర తెదేపా ఎస్సీ సెల్ కార్యదర్శి చిన్నం బాల విజయ రాజు ఆధ్వర్యంలో కేకును కట్ చేసి, పూలమాలలు వేసి, దుశ్శలువలతో దంతులూరి శీను రాజుకి పుట్టినరోజు శభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పుల్లేటికుర్రు



గ్రామానికి చెందిన వక్కలంక బుల్లియ్య ప్రత్యేకంగా తయారు చేయించిన దండను దంతులూరి శీను రాజు కి పుట్టిన రోజు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లేటి కుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు, యడ్లపల్లి తుక్కీయ్య, అయినవిల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మెర్ల సత్తిబాబు, దంతులూరి శ్రీకాంత్ రాజు తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# ఆటో యూనియన్ అధ్యక్షునిగా బొమ్ము సత్యనారాణ



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామ టౌన్ ఆటో యూనియన్ సమైక్యంగా కలిసి పట్టణ అధ్యక్ష ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో ద్రాక్షారామ టౌన్ కోటిపల్లి రోడ్డు ఆటో యూనియన్ యానం రోడ్డు ఆటో యూనియన్ కాకినాడ రోడ్డు ఆటో యూనియన్ బోసుబొమ్మ సెంటర్ ఆటో యూనియన్ సమైక్యంగా కలిసి అధ్యక్షులు మాగాపు అమ్మిరాజు అధ్యక్షతన ద్రాక్షారామ టౌన్ అధ్యక్షునిగా బొమ్ము సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి ఈ ఆటో యూనియన్ కొనసాగుతూ ఉందని, సరేనా ఉపాధి లేక ఉన్నత ఇచ్చిన అభ్యసించి కూడా జీవనోపాధి కోసం ఆటో కార్మికులుగా పని చేస్తున్నామని, తమకు ఎటువంటి సమస్య వచ్చినా సానుకూలంగా స్పందించి అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిని పట్టణ అధ్యక్షునిగా ఎన్నుకున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్‌లో భాగమైన ఉచిత బస్సు ప్రయాణం ఆటో కార్మికుల ఉపాధికి తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుందని, ఆటో కార్మికులందరికీ న్యాయం చేకూర్చే దిశగా తగిన నిర్ణయం తీసుకోవాలని కార్మికులు కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగు ఆటో యూనియన్ సర్వ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే మద్యం సరఫరా

**- గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టు షాప్‌లు... - పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం లో ప్రజల వద్దకే మద్యం బెల్టు షాప్ లు ద్వారా సరఫరా చేస్తున్న ఎక్సైజ్ పోలీస్ లు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. అల్లవరం మండలం లో కొమరగిరిపట్నం, నక్కా రామేశ్వరం, ఓడలరేవు, డి రావులపాలెం సెంటర్, అల్లవరం, సామంతకుర్రు, మొగళ్ల మూరు, దేవగుప్తం, గోడిలంక, బోడసకుర్రు, తదితర గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టు షాప్ లు ద్వారా మద్యం సరఫరా చేస్తున్నారు. ఒక సీసా పై ఉన్న ఎం ఆర్ పి రేట్లు కంటే ఎక్కువ రేట్లు కీ మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు.

దానివల్ల గ్రామాల్లో విబేధాలు జరిగే అవకాశం ఉందని, అలాగే రోడ్డులు పక్కన బెల్టు షాప్ లు నిర్వహించడం వలన మహిళలకు భద్రత కరువైయితుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. బెల్టు షాప్‌లు పేరుతో యానాం మద్యం కూడా అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం. ఇప్పటికయినా ఎక్సైజ్ అధికారులు బెల్టుషాప్‌లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలుపై సిబ్బందికి శిక్షణ





**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండల కేంద్రం రాయవరం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ధాన్యం కొనుగోలుపై మండల స్థాయి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులకు, ధాన్యం కొనుగోలు సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, హెల్పర్స్, గ్రామ రెవెన్యూ అధికారులకు, పిఎసిఎస్ సీఈఓ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే ప్రభాకర్ పలు సూచనలు చేశారు. ఇందులో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ గ్రామస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల యొక్క విధివిధానాలను రైతులకు తెలియపర్చాలన్నారు. వరికి మద్దతు ధర 75 కేజీలు బస్తాకు సాధారణ రకానికి రూ. 1725/- ఏ గ్రేడ్ సన్న రకాలకు రూ. 1740/-గా నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నచ్చిన రైసు మిల్లులకు విక్రయించుకునే వెసలబాటు ఉందని వివరిస్తూ, రైతుల్లో పూర్తి అవగాహన కల్పించాలని ఎంపీడీవో ఎన్ కీర్తి స్పందన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ముమ్మిడివరం వ్యవసాయ అధికారి జే మనోహర్, పౌరసరఫరాల శాఖ రాయవరం మండలం టెక్నికల్ అసిస్టెంట్ శివ కృష్ణ, డీటీఐ సంధ్య, వ్యవసాయ విస్తరణ అధికారి ఏ శివశంకర్, మండలం పరిధిలోని 19 రైతు సేవా కేంద్రాల ధాన్యం కొనుగోలు సిబ్బంది పాల్గొన్నారు.

### అట్రాసిటీ చట్టాలపై అవగాహన సదస్సుకు

# మండల స్థాయి అధికారులు గైర్హాజరు





**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ప్రతీనెలాఖరు తారీఖున గ్రామాల్లో సివిల్ రైట్స్ డేను పురస్కరించుకుని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై మండల స్థాయి అధికారులు అవగాహన కల్పించాల్సిన సదస్సుకు గైర్హాజరు కావడం పట్ల దళిత నాయకులు అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా రాజోలు మండలం చింతలపల్లి గ్రామంలో సర్పంచ్ మట్టా ప్రసన్నకుమారి సురేష్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ అవగాహన సదస్సుకు రాజోలు తాసిల్దార్ కార్యాలయం నుండి సినీయర్ అసిస్టెంట్ సిహెచ్ కుమారి దేవి, ఎంపిడివో కార్యాలయం నుండి ఏవో మామిడిశెట్టి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సమావేశానికి హాజరైె ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించాల్సిన రాజోలు పోలీస్ వారు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ హాజరుకాకపోవడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అధికారులు అవగాహన సదస్సులపై చిన్నచూపు చూడటం తగదని రాజోలు జేఏసీ కన్వీనర్ మట్టా సురేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు సత్తి బాబు, పంచాయతీ కార్యదర్శి రజని,జేఏసీ నాయకులు మందపాటి మధు, మెడబల శేఖర్, ఉప సర్పంచ్ బొక్కా రామకృష్ణ, తులా సత్యనారాయణ, రావి రాజారావు, పాముల సత్యనారాయణ రాపాక శ్రీరామూర్తి, కలిగితి త్రీమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల పరిరక్షణ సమితి

# ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గ సమావేశం




**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతుల పరిరక్షణ సమితి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా దివ్యాంగ సోదరులు వి .పి. పి .ఎస్ .కార్యవర్గ సమావేశం 27-10-2024 ఆదివారం ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మామిడి శెట్టి వెంకట రమణా రావు, రావులపాలెం సిటీ అధ్యక్షులు ద్వారంపూడి గోపాలకృష్ణారెడ్డి, మరియు మేడపాటి పాపిరెడ్డి, వై లక్ష్మీ నరసింహ ఆచార్యులు మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా దివ్యాంగ సోదరులు. మహిళా సోదరీ మణులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలియజేశారు.

# నిబంధనలు పాటించాలి...భద్రత ముఖ్యం..

## మండపేట ఏడిద రోడ్ బస్ కాంప్లెక్స్‌లో తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు

**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** దీపావళి ఆనందం నింపలే కానీ విషాదం కాకూడదని మండపేట రూరల్ సీఐ పీతల దొర రాజు పేర్కొన్నారు. మండపేట ఏడిద రోడ్ లోని అర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో మండపేటకు సంబందించిన దీపావళి బాణసంచా తాత్కాలిక దుకాణాలు ఏర్పాట్లు మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ విక్రేతల తో ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఖచ్చితంగా నిభందనలు పాటించాలన్నారు. ఇక్కడ సుమారు 40 వరకు షాపులు ఏర్పాటు చేస్తే వేల సంఖ్య లో కొనుగోలు దారులు వస్తారని వారి భద్రత ముఖ్యం అని పేర్కొన్నారు. అలాగే విక్రేతలు భద్రత కూడా ఉండాలన్నారు. లైసెన్స్ పూర్తిగా వచ్చిన తర్వాత మాత్రమే సరుకులు దగ్గర ఉంచుకోవాలని కోరారు. లైసెన్స్ లేకుండా బాణాసంచా ఉంటే సిజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బందీ లేకుండా పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. బాణాసంచా వలన కలిగే ప్రమాదాలు, నష్టాలు గురించి తెలియజేశారు. వాటి నివారణ చర్యలు వివరించారు. బాణాసంచా



షాపుదారులు గుర్తించిన ప్రదేశాలలో షాప్ షాప్ కు మధ్య 20 అడుగులు దూరంగా ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. అన్ని అనుమతులు లైసెన్స్‌లు పొందకుండా బాణాసంచాను తీసుకుని రావద్దని హెచ్చరించారు. నిబంధనలు ధిక్కరించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండపేట అగ్ని మాపక అధికారి, టౌన్ ఎస్ఐలు నిరంతరం ఇక్కడే వుండి ఏర్పా ట్లు చూస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండపేట మండపేట టౌన్ ఎస్ ఐ హరికోటి శాస్త్రి, మండపేట ఫైర్‌స్టేషన్ అధికారి హనుమంత రావు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఐ కుటుంబాన్ని

## పరామర్శించిన ముద్రగడ



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో ఇటీవల మాతృ వియోగం పొందిన ఏలేశ్వరం మండల ఇన్చార్జ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అవసరాల కిషోర్ కుటుంబాన్ని మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు తరాలుగా మా కుటుంబాన్ని ఆదరిస్తూ వచ్చిన ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పైల అబ్బు, నోమ్ము మధు, అవసరాల సూర్యప్రకాష్‌రావు, ప్రత్తిపాడు కోర్టు ప్యానల్ అడ్వకేట్ అవసరాల దేవి ఉన్నారు.

జయలక్ష్మి కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులకు

## రాబోతున్న మంచి రోజులు

సిటీ ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనుచరుడు బిల్లింగ్ కూడా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనేక అక్రమాలకు పాల్పడి జయలక్ష్మి సభ్యులను అనేక విధాలుగా హింసించారు. జయలక్ష్మి బ్యాంకు సంబంధించిన ఆస్తులన్నీ జప్తు చేసి న్యాయం చేస్తాం. ఎస్సీజడ్‌లో కూడా జయలక్ష్మి బ్యాంకు సంబంధించి భూములు ఉన్నాయి. చెల్లించాల్సింది 380కోట్లు, బ్యాంకు ఆస్తులు 700 కోట్లు. హైదరాబాదులో కూడా ఆస్తులు ఉన్నాయి. నూతన పాలకవర్గం చైర్మన్ త్రినాధరావు కృషి చేస్తున్నారు.


విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

బుధవారం 30/అక్టోబర్/2024
www.viswamvoice.com






ప్రతిభకు పేదరికం అడ్డురాదని

## నిరూపించిన మోడెం వంశీ

- ప్రపంచ ఛాంపియన్ మోడెం వంశీకి ముఖ్యమంత్రి ప్రశంస
- సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మోడెం వంశీ



**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** పవర్ లిఫ్టింగ్ క్రీడలో ప్రపంచ ఛాంపియన్ గా ఎదిగిన మన ఆదివాసీ బిడ్డ, భద్రాచలం ఏజెన్సీ మారుమూల ఇప్పగూడెంలో పుట్టి ఇప్పుడు ఇండియాకు ప్రాతినిధ్యం వహిస్తోన్న పవర్ లిఫ్టర్ మోడెం వంశీ , భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో మాల్టాలో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో భారత్ తరపున సాధించిన బంగారు పతకం , ఇటీవల సౌతాఫ్రికాలో జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్‌లో తాను సాధించిన బంగారు పతకాలను చూపించగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డురాదని నిరూపిస్తూ, రోజుకూలీ ఇంట్లో పుట్టినా పట్టుదలతో ఈరోజు ప్రపంచ విజేతగా మోడెం వంశీ ఇండియా కీర్తిని మరింత పెంచారని ప్రశంసించారు. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, భోగాల శ్రీనివాస్ రెడ్డి , నేషనల్ పవర్ లిఫ్టర్ మహంతి వెంకట కృష్ణాజి , పలువురు నేతలు కూడా ఉన్నారు.

కల్లేరు గ్రామానికి ఎర్రంపేట

## మినరల్ వాటర్ సప్లైని పునరుద్ధరించాలి : సిపిఎం

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వం ఎర్రంపేట కేంద్రంగా మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి వివిధ గ్రామాలకు సప్లై ఇచ్చిందని అందులో భాగంగా కల్లేరు గ్రామానికి కూడా ఎర్రంపేట మినరల్ వాటర్ సప్లై ఉన్నదని కానీ జాతీయ రహదారి నిర్మాణం ప్రారంభమైన తర్వాత ఆ పైప్ లైన్ కట్ చేయడం జరిగిందని దీనితో గత సంవత్సర కాలంగా మినరల్ వాటర్ లేక కల్లేరు గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అధికారుల తక్షణమే స్పందించి కల్లేరు గ్రామానికి మినరల్ వాటర్ సప్లై పునరుద్ధరించి గ్రామస్తులకు మంచినీరు అందించాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం నాడు కల్లేరు గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ మహాసభ జరిగింది.



ఈ మహాసభలో సిపిఎం మండల నాయకత్వం సీసం సురేష్,ఎర్రంశెట్టి శ్రీనివాస్, పల్లపు వెంకట్ మాట్లాడుతూ జాతీయ రహదారి ప్రారంభమై సంవత్సరం అవుతుందని సంవత్సర కాలంగా మంచినీటి సప్లై కల్లేరు గ్రామానికి లేకపోతే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సచివాలయ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మినరల్ వాటర్ లేక గ్రామస్తులు లోకల్ గా ఉన్న వాటర్‌ని తాగడం వల్ల అనేక అనారోగ్యాల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సభలో నూతన గ్రామ శాఖ కార్యదర్శిగా సోడి రెడ్డిని, మరో కొత్త శాఖ నూతన కార్యదర్శిగా సోడి రాఘవయ్యను మహాసభలో పాల్గొన్న సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో కారం. సుబ్బారావు, కారం శ్రీరాములు, కుంజా నారాయణ, పొడియం నరేష్,సోడి చిన్నమ్మి,సోడి



గంగయ్య, సోడి మార్కమ్మ, సోడి రాములమ్మ, సోడి కమల, సోడి దూలయ్య, సోడి గంగరాజు, కుంజా సురేష్, కుంజా లక్ష్మయ్య, కుంజా బాబురావు, సోడి జయ తదితరులు పాల్గొన్నారు.

### శెట్టిబలిజ జాతిపిత బర్మా కేసరి చిరస్మరణీయులు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శెట్టిబలిజ సామాజికవర్గ జాతిపిత, బర్మా కేసరి, బర్మా మేయర్ అవార్డు గ్రహీత కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి ఆ సామాజిక వర్గానికి ఏకైక దేవుడని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆ సామాజిక వర్గానికి వెంకటరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు



నియోజకవర్గం రౌతులపూడి మండలం నామగిరి నరేంద్ర పట్నం గ్రామంలో శెట్టిబలిజ సామాజిక వర్గీయులు ఏర్పాటు చేసిన దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో కలసి మంగళవారం రాత్రి ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ వెంకటరెడ్డి గురించి విన్నాక వారికి ఈ రోజు మనం చేస్తున్న ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చాలా చిన్నదిలా అనిపిస్తుందని అన్నారు. ఆయన శెట్టిబలిజ సామాజిక వర్గీయులకు చేసిన సేవలు అమోఘం అన్నారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే పరస్పరం ఒకరికొకరు శాలువాలు కప్పి పరస్పరం సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన అధ్యక్షులు వరుపుల తమ్మయ్యబాబు, ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

4న లక్ష దీపాల మధ్యన

## కోటి బిల్వార్చన పూజ

- జయప్రదం చేయమన్న అయ్యప్ప భక్తులు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం ప్రత్తిపాడులోని జాతీయ రహదారి సమీపంలో సుమారు 8 ఎకరాల ప్రాంగణంలో వచ్చే నవంబరు నెల నాలుగో తేదీ కార్తీక సోమవారం రోజున అయ్యప్ప స్వామి కోటి బిల్వార్చన పూజా చేపట్టనున్నామని, దీనిలో భాగంగా భక్తులచే లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని కూడా తలపెట్టామని అయ్యప్పస్వామి మాల ధారుల గురు స్వామి చంటి తెలిపారు. ఈ మహత్తర అయ్యప్ప పూజ కార్యక్రమానికి శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయ సన్నిధానం నుండి పందల రాజ్య వంశీకులు మేల్ శాంతి, నారాయణవర్మ గురువులు ఈ పూజకు హాజరు అవుతారని చంటి వెల్లడించారు. ఆ రోజు ఉదయం నుండి పలు ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలను ఈ ప్రాంగణంలో చేపడతామని, అనంతరం సాయంత్రం లక్ష దీపాల మధ్య అయ్యప్ప స్వామికి కోటి బిల్వర్చన పూజ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తూ ఉన్నారని చంటి తెలిపారు. గురువులు, అయ్యప్ప స్వామి మాలధారుల తోపాటు, భక్తులు, ఆధ్యాత్మిక చింతన కలిగిన ప్రతి ఒక్కరూ వచ్చి ఈ మహత్తర అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని గురు స్వామి చంటి కోరారు.

ఘనంగా విశ్వం వాయిస్

## పాత్రికేయుల ఆత్మీయ సమావేశం



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరంలో విశ్వం వాయిస్ న్యూస్ దినపత్రిక పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మంగళవారం యుటిఎఫ్ భవనంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వం వాయిస్ న్యూస్ దినపత్రిక చైర్మన్, ఎండి కే సునీల్ కుమార్, చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ పరంకుశం ప్రేమ్ నాథ్, రాజమండ్రి విశ్వం వాయిస్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ రత్నకిషోర్ అధ్యక్షతన, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, అమలాపురం జిల్లాల విశ్వం వాయిస్ న్యూస్ దినపత్రిక పాత్రికేయులు పాల్గొన్నారు. భవిష్యతర కార్యకలాపాలు గురించి, దినపత్రిక అభివృద్ధి కి చేయవలసిన కృషి సమాజంలో పాత్రికేయుల పాత్ర గురుంచి వ్యక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో పత్రిక చైర్మన్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ నూతనంగా సంస్థ నూతన యాప్ గురుంచి పాత్రికేయులకు వివరించారు అలాగే ప్రతి పాత్రికేయుడు వార్తల విషయంలో నిబద్ధతతో పని చేసి సమాజంలో మంచి పేరు సంపాదించుకోవాలని దీని వలన మీతో పాటు సంస్థకి కూడా మంచి పేరు తీసుకొచ్చే విధంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని తెలిపారు. అందరూ క్రమశిక్షణ తో మెలగాలని సంస్థ గౌరవాన్ని కాపాడాలని వివరించారు. కార్యక్రమం నిర్వహించిన రాంప చోడవరం పాత్రికేయుల బాల నారాయణ ను అలాగే అల్లూరి జిల్లా పర్తికేయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చివరగా పాత్రికేయులను, శాలువా, పూలమాలలతోసత్కరించి, మెమోంట్ లు ఇచ్చి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరు అయి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరినీ అభినందించారు.



రసాభసగా మారిన ఏలేశ్వరం

## నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** నగర పంచాయితీ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షతన కమీషనర్ ఎం.సత్యనారాయణ మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కమీషనర్ సత్యనారాయణ ఏకపక్ష ధోరణిపై పలువురు కౌన్సిలర్లు మండిపడ్డారు. నగర పంచాయతీలో కౌన్సిలర్లు మేము ఉండగా టిడిపి ఇన్చార్జిలతో కుమ్మకై ప్రత్యేక ఎజెండాలు రూపొందిస్తున్నారని ఆరోపించారు. సభ్యులమైన మాకు ఏ విధమైన సమాచారం లేకుండా కమిషనర్ ఎం.సత్యనారాయణ తీరుకు నిరసనగా ఎజెండాలోని అన్ని అంశాలను తిరస్కరించామని బాహాటంగా వెల్లడించారు. ఈ క్రమంలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాద ప్రతిపాదనలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా మూడో వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవిందు బాబు మాట్లాడుతూ నగర పంచాయతీలో అభివృద్ధికి మేము ఎప్పుడూ వ్యతిరేకం కాదని,కేవలం కౌన్సిల్ సభ్యులైన తమకు సమాచారం తెలియకుండా టిడిపి ఇన్చార్జితో ఎజెండా రూపొందించడంపై కేవలం కమీషనర్ సత్యనారాయణ తీరుకి నీరసంగా ఎజెండాలో అంశాలు తిరస్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శిడగం త్రివేణి, కౌన్సిలర్లు సుంకర హైమావతి, దలే కిషోర్, సామంతుల హైమావతి, బదిరెడ్డి వెంకటరమణమ్మ, వాగు బలరాం పాల్గొన్నారు.

సర్పంచ్ చొరవతో రైతులకు వ్యవసాయ

## మోటర్ విద్యుత్ సమస్యను పరిష్కరించిన విద్యుత్ సిబ్బంది



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం పెద్ద ఆర్కూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రేపాక శబరి ఒడ్డు వద్ద చిన్న నీటిపారుదల ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్ నిమిత్తం విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి ఉన్నారు ఇటీవల గత వరదలలో కొన్ని పోల్స్ విరిగి పడిపోయి ఉన్నవి అని ఆ మోటార్ కింద ఉన్న ఆయికట్టు రైతులు సర్పంచ్ నాగమణి దృష్టికి తీసుకువచ్చినారు. ఆ విషయం గురించి వెంటనే విద్యుత్ డివిజన్ అధికారులతో మాట్లాడి తక్షణం మే విరిగిపోయిన విద్యుత్ పోల్స్ స్థానంలో కొత్త పోల్స్ ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యుత్ డివిజనల్ అధికారులను సర్పంచ్ కోరినారు. గ్రామ రైతులు, విద్యుత్ అధికారులకు, సర్పంచ్ నాగమణి కృతజ్ఞతలు తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు

## దొంగ అరెస్టు - రూ. 3.9 లక్షల సొత్తు స్వాధీనం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రహదారిలో ప్రయాణిస్తున్న వాహనాల సాధారణ తనిఖీల్లో ఓ దొంగ పట్టుబడి, అతని నుంచి సుమారు రూ. 3.9 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్న ఘటన అన్నవరంలో చోటు చేసుకుంది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలో శ్రీసత్యదేవ డిగ్రీ కళాశాల రహదారిపై మంగళవారం జరిగింది. అన్నవరం పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీహరిబాబు మీడియాకు వెల్లడించిన వివరాల ఇలా ఉన్నాయి. ఎస్సైకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు ఆ సమా చార నేరాన్ని నిలువరించేందుకు తన సహచర పోలీసులతో కలసి శ్రీసత్యదేవ డిగ్రీ కళాశాల రహదారిపై మధ్యాహ్నం 3 గంటలకు వాహనాల తనిఖీలను నిర్వహించారు. ఇందులో భాగం గానే అల్లూరి సీతారామ రాజు జిల్లా కొయ్యూరు మండలం కంటారం గ్రామం గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అనే శేఖర్ (22) వాహనాలను కూడా తనిఖీ చేశారు. ముందుగా వచ్చిన సమాచారం మేరకు విషయాన్ని ధృవీకరించుకుని చంద్రశేఖర్‌ను మధ్యవర్తుల సమక్షంలో అదుపులోనికి తీసుకున్నారు. అన్నవరం పోలీస్‌స్టేషన్ నేరం సంఖ్య 312/2024తో భారత న్యాయ సంహిత 303(2) సెక్షన్ ప్రకారం అతనిపై దొంగతనం అభియోగాన్ని నమోదు చేసారు. అతని నుంచి చోరీ సొత్తు సుమారు రూ. 3.9 లక్షల విలువ చేసే సొత్తు ఏపి 05 డిఎక్స్7784 సంఖ్య గల మోటార్ సైకిల్ను, ఒక ట్రాక్టరును (ట్రాక్టర్ సంఖ్య వెల్లడి కాలేదు) స్వాధీనం చేసుకున్నారు. ఆపై అతనిని సెక్షన్ 35(3) నోటీస్ ద్వారా విడుదల చేశారు.

## ఎంవిఐ వెంకటపుల్లయ్యను సన్మానించిన టాటా మ్యాజిక్ యూనియన్ నాయకులు

**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల నూతన ఎంవిఐగా పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించిన సంగం వెంకటపుల్లయ్యను మంగళవారం మదర్ థెరిస్సా టాటా మ్యాజిక్ యూనియన్ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంవిఐ సంగం వెంకటపుల్లయ్య మాట్లాడుతూ భద్రాచలంలో పెరుగుతున్న రవాణా ట్రాఫిక్ దృష్ట్యా ప్రతి ఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలు పాటించి సక్రమంగా వారి గమ్యస్థానాలు చేరాలని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు ఒక మొక్కను పెంచాలని పర్యావరణాన్ని కాపాడాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్షులు మొల సతీష్, ఉపాధ్యక్షులు ఎం దుర్గ, ప్రధాన కార్యదర్శి సుమో రెడ్డి, సభ్యులు రాజు, నవీన్, నాగార్జున, రవీందర్, నరేష్, బాలు, ఏసు, వినయ్, ఫణి, కృష్ణ, హరి, రామకృష్ణ, వినోద్, యన్నం నాని తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కోసం గ్రామస్తుల ఆవేదన

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని, పోలిపాక గ్రామస్తులు బస్సు సౌకర్యం కోసం ఆవేదన వ్యక్తం చేశారు. కూనవరం మండలం పోలిపాక గ్రామం వరదల సమయంలోనే కనబడుతుందా.. ప్రతి ఒక్క వెహికల్ బస్సులతో సహా వరదల సమయంలో పోలిపాక గ్రామం ఊర్లో నుండి వెళ్తాయి. గోదావరి వరద కొంచెం తగ్గగానే మళ్లీ ప్రధాన రహదారి మీద నుండి వెళ్తాయి. గ్రామస్తులు దూరప్రాంతాలకు వెళ్లాలంటే రెండు కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్లాలి,అక్కడ నుంచి బస్సు మీద దూర ప్రాంతాలకు వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి వరదల సమయంలో అనే కాకుండా మిగతా రోజులు కూడా పోలిపాక గ్రామంలో నుండి బస్ రాకపోకలు సాగించాలని అధికారులను కోరుచున్నాము. బస్సు సదుపాయం లేక ఊర్లో వాళ్లు బయట పనికి వెళ్లి నైట్ టైం ఇంటికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు ఆ ఇబ్బందులు భరించలేక కొంతమంది ఊర్లో నుండి పట్టణంలోకి వెళ్లిపోతున్నారు కావున అధికారులు గమనించి ఉదయం ఒక బస్సు, సాయంత్రం ఒక బస్సు సదుపాయం ఊర్లో నుండి వెళ్లే సౌకర్యం ను ఏపీఎస్ఆర్టీసీ వారు ఏర్పాటుచేయగలరని కోరుచున్నాము అని మన విశ్వం వాయిస్ న్యూస్ దినపత్రిక దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని ఏపీఎస్ఆర్టీసీ అధికారులకు తెలియజేయగలరని కోరుచున్నాము అని పోలిపాక గ్రామస్తులు తెలియపరిచారు.

# ప్రతీనెల సివిల్ రైట్స్ డే నిర్వహించండి



**- నూతన డిఆర్వోను కోరిన గొట్టిముక్కల**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాలలో ప్రతీనెల సివిల్ రైట్స్ డే నిర్వహించి పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, నూతన జిల్లా రెవిన్యూ అధికారిగా నియమితులైన తామరాల సీతారామమూర్తిని మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి కోరిన డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆన్ పీవోఏ అండ్ పీసీఆర్ ఆక్ట్ సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు. అనంతరం ఆయనకు మొక్కను అందించి అభినందనలు తెలిపారు.

# కృత్రిమ అవయవాల పంపిణీకి మెజర్మెంట్ క్యాంపుకు దాతలు సహకారం



కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్:దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఉభయగోదావరి జిల్లాలకు చెందిన, పలు వివిధ ప్రాంతాలకు చెందిన 40 మంది వికలాంగులను విజయవాడలోని సుదీక్షన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీకి మెజర్మెంట్ క్యాంపుకు దాతలు ఆర్థిక సహాయంతో ప్రత్యేక మిని బస్ ఏర్పాటు చేసి వీరిని తీసుకుని వెళ్లి తిరిగి రావడం జరిగింది సహాయం చేసిన ప్రతిఒక్కరికి దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ టీం సభ్యులు ప్రత్తిపాటి అబెద్నెగో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అనపర్తి రాజు,ప్రభాస్,ఏ.ఎస్.ఓ జోడాలా వెంకటేశ్వరరావు, నందన ఫౌండేషన్ రవి తదితరులు సహకారం అందించారు.



# వక్ఫ్ పరిరక్షణ - మన బాధ్యత

## నవంబర్ 3వ తేదీ చలో విజయవాడ కార్యక్రమానికి తరలి రండి..!



**రాజమండ్రి, విశ్వం వాయిస్ న్యూస్:** జమాఅతే ఇస్లామి హింద్ రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ నందు నగర అధ్యక్షులు అహ్మద్ అన్సర్ అద్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జమాత్ సభ్యులు జహంగీర్ మాట్లాడుతూ కొత్త సవరణ చట్టం ముస్లిం సమాజానికి ఆమోదయోగ్యం కాదని, దీనిని మేము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. మైనారిటీలకు రాజ్యాంగబద్ధంగా హామీ ఇవ్వ బడిన హక్కును, చట్టపరమైన నిర్మాణాన్ని కూల్చి వేయడానికి రూపొందించబడిందని తెలిపారు. సచార్ కమిటీ నివేదిక ప్రకారం దేశంలో ముస్లింలు అత్యంత వెనుకబడి ఉన్నారని, ముస్లింల ప్రగతి వికాసాల కోసం వ ఆస్తులను ఉపయోగిస్తే ఫలి తాలు సాధించవచ్చుని చెప్పడం జరిగింది మరి ఇలాంటి సంద ర్భంలో ఈ వక్ఫ్ చట్టాన్ని సవరించి ముస్లింల ఆర్థిక మూ లాలపై దెబ్బ తీయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వక్ఫ్ సవరణ చట్టంలో ప్రధాన విషయం వక్ఫ్ బోర్డు అధికారాలకు కోత పెట్టడం అంటే ఒక స్థిరాస్తి వక్ఫ్ ఆస్తి అవునా కాదా అన్నది నిర్ణయించే అధికారం లేకపోవడం. ప్రతిపాదిత బిల్లు లో "కలెక్టర్ రాజ్" రూపాన్ని ప్రవేశపెట్టింది, ఇది వక్ఫ్ ఆస్తులపై కలెక్టర్లకు అపూర్వమైన అధికారాన్ని ఇస్తుంది. ఈ మార్పు వక్ఫ్ ట్రిబ్యునల్ యొక్క నిర్ణయాత్మకతను బలహీనపరచడమే. ఇది పూర్తిగా వక్ఫ్ యొక్క స్వయంప్రతిపత్తిని మరియు సమగ్రతను తగ్గించడమే లక్ష్యంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత వర్ఫ్ బోర్డు చట్టం ఇతర మత వర్గాల భూములను స్వాధీనం చేసుకుంటుందని మీడియా ద్వారా ప్రచారం చేసిన వాదనలను మేము ఖండించాలనుకుంటున్నాము. ఈ తప్పు డు వాదనలు కల్పితమైనవి, నిరాధా రమైనవి. ఈ కార్యక్రమంలో జమాఅత్ నగర అధ్యక్షులు అహ్మద్ అన్సర్, ఐవైయం రాష్ట్ర అధ్యక్షులు కలీముల్లాఖాన్, జమాఅత్ నగర కార్య దర్శి ఇబ్రహీం, మీడియా కార్యదర్శి అబులాల జైద్, సభ్యులు అలాఉద్దీన్, ముస్తఫా షరీఫ్, యాసిన్, ఫిరోజ్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వంట గ్యాస్ సిలెండర్లు దీపం-2 పథకం ద్వారా జిల్లాలో బుకింగ్ 29 నుండి ప్రారంభం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరు చుటలో భాగంగా ఒక్క ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లు ఉచితంగా పొందుటకు దీపం-2 పథకం ద్వారా జిల్లాలో గల గ్యాస్ కంపెనీల వద్ద బుకింగ్స్ అక్టోబర్ 29 నుండి ప్రారంభం అవుతుందని,దీపావళి పర్వదినము అక్టోబర్ 31వ తేదీ నుండి మొదటి ఉచిత ఎల్పిజి సిలిం డర్ సరఫరా చేయబడు తుందని జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్నరాముడు అన్నారు. మొదటి ఉచిత సిలిండరు పొందుటకు 31 మార్చి 2025 తేది వరకు, రెండవ వంటగ్యాస్ సిలిండరు 31 జూలై 2025, మూడోవ వంటగ్యాస్ సిలిండరు 30 నవంబరు 2025 తేది లోపు బుకింగ్ చేసుకుని గ్యాస్ సిలిండరు డెలివరి పొందుటకు సమయం ఉన్నదని, లబ్దిదారులు ఎవ్వరూ ఏవిధమైన ఆందోళనకు గురి కానవసరం లేదని, లబ్దిదారుని ఆధార్ నెంబరుతో అనుసంధానమైన గ్యాస్ కనెక్షన్ కార్డుకు వారి యొక్క ఈకేవైసీ నమోదు, బ్యాంకు అక్కౌంట్ లింకు చేయబ డాలని, గ్యాస్ సిలిండర్ పొందే సమయంలో లబ్దిదారులు గ్యాస్ కంపెనీ వారికీ గ్యాస్ ధర చెల్లించాలని, చెల్లించిన తదుపరి లబ్దిదారుకు 48 గంటలలోపు పనిదినాలలో ప్రభుత్వం నుండి సబ్సిడీ సొమ్ము బ్యాంకుఖాతాకు నేరుగా జమ అగునని, సబ్సిడీ చెల్లింపు గురించి ఆధార్ నంబ ర్కు లింకు అయిన లబ్దిదారుల మొబైల్ నంబర్కు ఎస్ఎంఎస్ పంపబడుతుందని, భవిష్యత్తులో ఏవైనా సమస్యలు ఉంటే, వాటి పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ "1967"ని ఫోన్ చేయడం ద్వారా మరియు గ్రీవేన్సు ద్వారా పరిష్కారం పొందవచ్చునని, ఈ అవకాశాన్ని లబ్దిదారులు అందరూ సద్వినియోగం చేసు కో వాలని, ఈ ఉచిత సిలిండర్లను లబ్దిదారులు గృహావసరాల కోసం మాత్రమే వినియోగించాలి అని, లబ్ది దారులు గ్యాస్ ఏజెన్సీల వద్దకు బుకింగ్స్ కొరకు/గ్యాస్ సిలిండర్ డెలివరీ కొరకు వచ్చి నపుడు అక్కడ అన్ని మౌలిక వసతులు గ్యాస్ కం పెని యాజమాన్యం ఏర్పాటు చేయాలనీ, అలాగే ఈ పథకం పై అన్ని మాధ్యమాలులో విస్తృతం గా ప్రచారం చేయవలెనని, ఈ పథకం అమలుపై క్షేత్రస్థాయి కార్య నిర్వాహకులచే క్రమం తప్ప కుండా సందర్శనలు, తనిఖీలు చేయడం ద్వారా దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని జేసీ చిన్న రాముడు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# నవంబర్ 4న గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ సమావేశం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ మంగళవారం ఉదయం ఆనం కళాకేంద్రం వద్ద కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు ఎడ్ల సూర్య చంద్రరావు గౌరవ అధ్యక్షులు ఎం వి.జి.వి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 4న సభ్యుల సమక్షంలో ఎన్నికల తేదీని పెట్టుటకు తీర్మానం చేయడమైనది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ బొజ్జ రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలు నోటిఫికేషన్ విడుదలైన కారణంగా ప్రెసిడెంట్ పదవికి సెక్రటరీకి కోశాధికారికి వైస్ ప్రెసిడెంట్ కి జాయింట్ సెక్రెటరీ ఎన్నికలు జరుగును, తేదీ నాలుగో తారీఖున జనరల్ బాడీ సమావేశంలో తీర్మానం చేయడం జరుగుతుంది,కావున ఆసక్తి గలవారు పైన ఉదాహరించిన పదవులకు ప్రతి ఒక్కరూ చైతన్యమై ప్రతి ఒక్కరూ పోటీ చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది అలాగే సెక్రటరీ ఆసపు శ్రీనివాస్ బుజ్జి మాట్లాడుతూ నవంబర్ 4న ఎలక్ట్రిషన్ ఎవరు కూడా పనిచేయరాదు ఒకవేళ అత్యవసరమైన యెడల మూడో తేదీన పర్మిషన్ తీసుకోవాలని, ఎవరైనా యూనియన్ ధిక్కరించి పనిచేసిన ఎడల పనులు నిలిపివేయబడును, రాజమహేంద్రవరం చుట్టుపక్కల ఐదు బృందాలు స్క్వాడ్లుగా తిరుగుచున్నవి అని తెలియజేశారు. వైస్ ప్రెసిడెంట్ వీరవల్లి గంగాచార్యులు మాట్లాడుతూ జనవరి నుండి నూతన రేట్లు విధానాన్ని ప్రతి ఒక్క ఎలక్ట్రికల్ సోదరుడు అలాగే తాపీ మేస్త్రి బిల్డింగ్ కాంట్రాక్టర్ బిల్డర్స్ ఇంజనీర్స్ ప్రతి ఒక్కరు కూడా నూతన రేట్లు విధానాన్ని వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా ఎలక్ట్రిషన్ రేట్లు జారీ చేయబడినది కావున ప్రతి ఒక్కరూ కూడా ఈ రేట్లు విధానాన్ని 2025 జనవరి నుంచి అమలులోకి వచ్చును కావున యూనియన్ రేట్లు ఎవరు ధిక్కరించి పని చేయరాదు అని తీర్మానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు, మీడియా ప్రతినిధి కాకి రవిబాబు మాట్లాడుతూ యూనియన్ లో ఉన్నటువంటి సభ్యులు ఎవరికైనా వృత్తిపరంగా ఏదైనా ప్రమాదం జరిగిందో వారికి ఒక నెల కిరణా సరుకులు బియ్యం అందించబడుచున్నదని ఎప్పటికీ అనేక మందికి సహాయ సహకారాలు అందించమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ గోవాడ కొండబాబు, కోశాధికారి సుదర్శనం, షణ్ముఖం, స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఆముదాలపల్లి కామేశ్వరరావు, కమిటీ మెంబర్లు ఉత్తరాల సోమేశ్వరరావు, ఊర్ల శ్రీరాములు,సీమాల వీరభద్రరావు, చల్ల వరప్రసాద్,తదితర ఎలక్ట్రికల్ సోదరులు పాల్గొన్నారు.



## దీపావళి జ్ఞాన జ్యోతి వెలుగులు

# ప్రతి ఇంట్లో వెలగాలి

**- త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం**

**కడియం, విశ్వంవాయిస్ న్యూస్:** దీపావళి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక రాజమహేంద్రవరం కమిటీ వారు తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం పొట్టిలంక గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు దీపావళి గురించి మాట్లా డుతూ గురువు తన జ్ఞానాగ్నితో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడు అనడానికి గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలన్నారు. అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇల్లు ను మానవ శరీరం తో పోలిస్తే,ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్ని కి గుర్తని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.

ఈ కార్యక్ర మంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- రాజమండ్రి కమిటీ అధ్యక్షుడు శేఖర్ బాబు, సభ్యులు పి.ఎస్.ఎన్ మూర్తి, లక్ష్మీనారాయణ, విజయ్, లోహిత, గోవిం దు, సూర్య కుమారి, సంధ్యారాణి, వేణు, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కు అధికార వ్యామోహమే..

# పాలన పట్ల అవగాహన లేదు

**స్వంత తల్లికి..చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్రాన్ని ఉద్ధరిస్తాడా..?**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే.విశ్వేశ్వరరెడ్డి**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి మున్సిపల్ కాలనీ క్రికెట్ గ్రౌండ్ మెయిన్ గేట్ ఎదురుగా గల తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే.విశ్వేశ్వ రరెడ్డి మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ స్వంత తల్లికి... చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్రాన్ని ఏమి ఉద్ధరించగలడని విమర్శించారు. తొలి నుంచి కూడా అధికార వ్యామోహమే కానీ పాలన పట్ల ఏ మాత్రం అవగాహన లేదన్నారు. తండ్రి మరణాన్ని అడ్డు పెట్టుకుని ముఖ్యమంత్రి అవ డానికి ప్రయత్నించారని టికె విశ్వేశ్వర రెడ్డి మండిపడ్డారు.

తాను ఎంతో నిబద్ధతతో స్వంత సొమ్ములు ఖర్చు చేసి పార్టీకి...వ్యక్తి గతంగా జగ న్మోహన్ రెడ్డి విజయం సాధించడానికి గతంలో శక్తి వంచన లేకుండా కృషి చేశానని చెప్పు కొచ్చారు. అయినప్పటి పట్టించకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కష్టాలలో ఉన్నవారిని.. నష్టాలలో ఉన్నవారిని.. ఇబ్బందులలో ఉన్న వారిని ఆదు కునే సంస్కారం కానీ సత్ సంకల్పం కానీ జగన్ మోహన్ రెడ్డి డిక్షనరీలో లేవని టికె విశ్వేశ్వర రెడ్డి తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. ఎన్నికలలో అభ్యర్థుల సీట్లు నిర్ణయించ డంలో కూడా జగన్మోహన్ రెడ్డి ఆలోచనా సరళి అంత సమంజసంగా ఉండదని చెప్పుకొచ్చారు. వచ్చే దీపావళి పండుగ నాటికి జగన్మోహన్ రెడ్డి అరెస్టు కాకపోతే తాను మాజీ మంత్రి ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మాదిరి పేరు మా ర్చు కుంటానని సవాలు విసిరారు. ఈ సమా వేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు మోత శారద, కాం గ్రెస్ నాయకులు వడయార్, పట్నాల శ్రీనివాస్, జాల నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అఖండ గోదావరి పుష్కరాలు 2027కు సమగ్ర ప్రణాళిక




- *గోదావరి పుష్కరాలకు సన్నద్ధం*
- *కార్యాచరణ పై విడివిడిగా శాఖల అధికారులతో సమీక్ష*
- *ప్రజాప్రతిథులు అధికారులతో కూడి మేధోమధనం*
- *కలెక్టర్ ప్రశాంతి, కమీషనర్ కేతన్ ఆధ్వర్యంలో ముసాయిదా ప్రదర్శన*
- *పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి,ఎమ్మెల్యేలు*

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** అఖండ గోదావరి పుష్కరాలు 2027 ను దృష్టిలో పెట్టుకొని జిల్లాను యూనిట్ గా పరిగణన లోకి తీసుకొని సమగ్ర అభివృద్ధి తో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లేందుకు ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించుకోవడం జరిగిందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో 2027 సంవత్సరం లో నిర్వహించ నున్న గోదావరి పుష్కరములకు సంబంధించి చేపట్టనున్న ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత సమన్వయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని మంత్రి కందుల దుర్గేష్,ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఎస్పీ డి.నరసింహ కిషోర్,మునిసిపల్ కమీషనర్ కేతాన్ గార్గ్,శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ముప్పిడి వెంకటేశ్వరరావు, బత్తుల బలరామకృష్ణతో కలసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అఖండ గోదావరి గోదావరి పుష్కరాలు 2027 ను దృష్టిలో పెట్టుకొని జిల్లాను యూనిట్ గా పరిగణంలోకి తీసుకొని సమర్ధవంతంగా నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళుతున్న మన్నారు. రానున్న అఖండ గోదావరి పుష్కరాలకు సుమారు 8 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తు అంశాలను దృష్టిలో ఉంచుకొని సమగ్ర కార్యాచరణ పై అధికారులతో చర్చించడం జరిగిందని స్పష్టం చేశారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే భక్తుల రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, తదితర అంశాలను దృష్టిలో పెట్టుకోవడం జరిగిందన్నారు. సహృదమైన వాతావరణంలో ప్రజాప్రతినిధులు అధికారులతో కూడి సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. ఉత్తర భారతదేశంలో కాశీ పుణ్యక్షేత్రం ఎంత ప్రాసిస్తం కలిగి ఉందో, అదే స్థాయి రాజమహేంద్రవరంలోని గోదావరి నది తీరానికి ఉందని ఆయన అన్నారు. అఖండ గోదావరి నది తీర ప్రాంతం మొత్తం పుణ్య తీర్థప్రాంతమని,భక్తులు ఏ ఘాట్ లో స్నానాలు ఆచరించిన పుణ్య ఫలాలు ఆయన తెలిపారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి విజన్ 2047 తరహాలోనే గోదావరి పుష్కరాలు 2027కు విజనరీ తో ముందుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. నిధులను సమీకరించుకుని, సమగ్ర అభివృద్ధి ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించడం జరిగిందన్నారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు మరిన్ని ఘాట్లను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని మరిన్ని ఘాట్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. భక్తుల వసతి భద్రత తదితర అంశాలపై లోతుగా అధ్యయనం చెయ్యనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్,పి ప్రశాంతి, మునిసిపల్ కమిషనర్ కేతన్ కార్గ్ లు ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఒక ఆలోచనకు నాంది పలికినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. పుష్కరాలు 2027 రాజమహేంద్రవరం నగరాన్ని శాశ్వత ప్రాతి పదికన అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. పార్ల మెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ 2027 సంవత్సరంలో నిర్వహించే అఖండ గోదావరి పుష్కరాల ముందస్తు ఏర్పాట్లపై సమన్వయ శాఖల అధికారులతో ప్రాథమికంగా చర్చిం చడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ట్రాఫిక్ నియంత్రణ, సెక్యూరిటీ, త్రాగునీరు, అంతర్గత రహదారుల అభివృద్ధి, ప్రస్తుతం ఉన్న ఘాట్స్ లభివృద్ధి తో పాటు నూతనంగా మరికొన్ని ఘాట్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. తూర్పుగోదావరి పుష్కరాలు సందర్భంగా చేపట్టనున్న పనులు శాశ్వత పరిష్కారం చేసే దిశగా అధికారులు చేపట్టాలని సూచి ంచారు. ఇందుకు సంబంధించి కేంద్రం నుంచి వచ్చే నిధులు మంజూరు అంశంలో తన వంతు సహకారాన్ని అందిస్తానని సంద ర్భంగా ఎంపీ పురందేశ్వరి హామీ ఇచ్చారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాజమహేంద్రవరం , కొవ్వూరు, నిడదవోలు, రాజానగరం ప్రాంతాల్లోని ఘాట్లను అభివృద్ధి చేయాలన్నారు. అదేవిధంగా రాజమండ్రి పరిసర ప్రాంతాల్లోని టెంపుల్ టూరిజం దృష్టి సారించాలన్నారు. కుంభమేళ, రామ ప్రతిష్ట కార్యక్రమాల్లో నిర్వహించిన తరహాలో రాజమహేంద్రవరం గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించుకుందామన్నారు. పుష్కర ఘాట్ల వద్ద ఉచిత మెడికల్ క్యాంపులు, భక్తుల సంరక్షణ కు అత్యంత ప్రాధాన్యతను విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు.

# పేషంట్ ని పరామర్శించిన ఎంపీ పురందేశ్వరి



**- మెరుగైన వైద్యం అందించాలని సూచన**

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఇంటర్మీడియట్ చదువుతున్న నవీన్ కుమార్ అనే విద్యార్థి గురువారం ట్రైన్ లో నుంచి జారీ పడిపోయి తలకి బలమైన దెబ్బ తగిలి కాళ్లు చేతులు చచ్చుబడి పోయాయి. స్థానిక డెల్టా హాస్పిటల్లో వైద్య చికిత్స పొందుతున్నాడు. అతడి తండ్రి కె రవికుమార్ ఆరిలోవలో సీనియర్ బిజెపి నాయకుడు విషయం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి నవీన్ కుమార్ ని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పరా మర్శించారు. అతడి కుటుంబ సభ్యులతో మా ట్లాడి విషయాలు తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి,మెరుగైన వైద్యం చేయాలని సూచించారు.





## పలువురిని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణ రెడ్డి

అనపర్తి మండలం అనపర్తి గ్రామానికి చెందిన 13 వ వార్డు మెంబర్ మల్లిడి కృష్ణారెడ్డి. ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నారు. వారిని పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. వారి వెంట కర్రి సుబ్బారెడ్డి, మల్లిడి సత్యనారాయణ రెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, కర్రి శ్రీనివాస రెడ్డి తదితరులు వైయస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు. అనపర్తి మండలం అనపర్తి గ్రామానికి చెందిన చర్చ్ పాస్టర్ సత్యానందం గారు అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారిని పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి.





# మద్యాన్ని ఎమ్మార్పీ రేట్లుకు మాత్రమే విక్రయించాలి

- బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- అక్రమ మద్యంపై 47మందిపై ఎఫ్ఐఆర్ నమోదు.
- 44 మంది అరెస్టు చేసాం.
- టోల్ ఫ్రీ నెంబర్ కు 7093273981 ఫిర్యాదు చెయ్యండి.
- షాపులు పొందినవారు బెల్ట్ షాప్ నిర్వహిస్తే లైసెన్స్ రద్దు చేస్తాము : కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీని ప్రక్కదారి పట్టించే విధంగా ఐడి లిక్కర్, సారా బట్టీలు, గంజాయి ఇతర మత్తు పానీయాలు,బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, ఇటువంటి వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐడి లిక్కర్ కు సంబంధించి 25 చోట్ల దాడులను నిర్వహించి 24 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి 21 మందిని అరెస్టు చేయడం జరిగిందని పేర్కొన్నారు. బెల్లం ఊటకు సంబంధించి 5300 లీటర్లు,6500 కిలోల బెల్లాన్ని రెండు వాహనాల ద్వారా అక్రమంగా తరలించడాన్ని గుర్తించి సదరు బెల్లం ఊటను ధ్వంసం చేసి రెండు వాహనాలను సీజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. డిపియల్ కు సంబంధించి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 23 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఘటనలో 43.39 లీటర్లను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. నల్లజర్ల, గోపాలపురం,దేవరపల్లి, కొవ్వూరుతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు నిర్వహణ చేస్తున్నట్లు అధికారుల దృష్టికి రావడం జరిగిందన్నారు. ఆ మేరకు అటువంటి వారి విషయంలో కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. లాటరీ పద్ధతిలో షాపులు పొందినవారు,వాటికి అనుసంధానంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తే వాటి లైసెన్స్ రద్దు చేస్తామని,ఈ మేరకు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించడం జరిగిందన్నారు.ఇటువంటి వాటి విషయం లో కఠినంగా వ్యవహరిస్తామన్నారు.ఇదే భవిష్యత్తులో పునరావృతమైతే మరింత కఠినముగా వ్యవహరించడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చ రించారు. తూర్పుగోదావరి జిల్లాలో 125 మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యాపారులకు లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. లాటరీ ద్వారా షాపులు పొందిన వ్యక్తులు మాత్రమే ఆయా షాపులను నిర్వహించాలన్నారు. మద్యాన్ని ఎమ్మార్పీ రేట్లుకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు అమ్మినట్లయితే చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బెల్ట్ షాపులు నిర్వహణ కూడా చట్టరీత్యా నేరమని,ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే చట్టం ప్రకారంగా కేసులు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నాటుసార విక్రయాలు ఎక్కడ జరిగిన తయారీ మరియు రవాణా చేసినా,కల్తీ కల్లు, గంజాయి అమ్మకం, రవాణా, అక్రమ నిల్వలు, ఇతర మత్తు పదార్థాల అమ్మకాలు, వినియోగము,నిల్వలు కలిగి ఉన్నా వారి పైన కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు.దీనికి సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఆఫీసు టోల్ ఫ్రీ నెంబర్ కు 7093273981 ఫిర్యాదు చేయవచ్చునని, సమాచారము తెలిపిన వారి వివరాలు గోప్యత పాటిస్తారని తెలియజేశారు.


# పీఎం స్వానిధి అమలులో జాతీయ స్థాయిలో ఉత్తమ పనితీరు






- కనపరిచిన అధికారులు, బ్యాంకర్లకు అభినందనలు
- పీఎం స్వా నిధి లో రాష్ట్ర స్థాయిలో 38 అవార్డులు
- పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీఎం స్వా నిధి పథకం అమలు
- రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆదాయం రెట్టింపు చేయాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం
- పీఎం స్వా నిధి పథకాన్ని డ్వాక్రా సంఘాలు, చిరువ్యాపారులు వినియోగించుకోవాలి
- ఈ పథకంలో బ్యాంకుల నుంచి 7 శాతం సబ్సిడీ అందిస్తున్నాం
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** పేదలంతా పీఎం స్వా నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పి. నారాయణ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పీఎం స్వా నిధి పథకం రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమంలో మంగళవారం మంత్రి నారాయణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే ఏడాది జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఇంకా ఎక్కువ అవార్డులు సాధించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. కోవిడ్ సమయంలో మొదట నష్ట పోయింది స్ట్రీట్ వెండర్స్ అని వారి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని అందులో ముఖ్యంగా పీఎం స్వానిధి పథకమన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆదాయం రెట్టింపు కావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. రాష్ట్రంలో అందరి ఆదాయం రెట్టింపు కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారనన్నారు. అందుకు అనుగుణగా మెప్మాలో అనేక కార్యక్రమాలు తీసుకుని పని చేస్తున్నామన్నారు. గతంలో పేదల ఆదాయం రెండింతలు చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలతో 2014 నుంచి 2019 వరకు మెప్మాలో అనేక పథకాలు అమలు చేశామన్నారు. ఇప్పుడు ప్రజలందరికీ మేలు చేయడానికి, అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవాలన్న ఉద్దేశ్యంతో వివిధ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అందుకే ఐఏఎస్ అధికారిని మెప్మాకు ఎండీ కావాలని ముఖ్యమంత్రిని అడిగి మరీ అధికారిని ని తీసుకొచ్చానన్నారు. అంతకుముందు ఈ శాఖకు ఐఏఎస్ అధికారి లేరన్నారు. కేంద్రం ఫండ్స్ ను సద్వినియోగం చేసుకోవడానికి అందరూ కృషి చేయాలన్నారు. పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని పేదరికం నుంచి బయటపడాలన్నారు. పీఎం స్వానిధి క్రింద మొదటి సారి రుణం రూ.10 వేలు తీసుకుని సక్రమంగా చెల్లిస్తే మరలా రూ. 20 వేలు ఇవ్వడం అవి కూడా సంవత్సరంన్నర కాలంలో కడితే రూ. 50 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతటితో ఆగిపోదు కోటి రూపాయలు ఆపైన కోటిన్నర పొందవచ్చన్నారు. ప్రభుత్వ సహకారం కూడా ఇందులో ఉంటుందన్నారు. పీఎం స్వా నిధి పథకం కింద లబ్ధిదారులకు రుణాలపై కేంద్రం 7 శాతం వడ్డీ రాయితీ ఇస్తుందన్నారు. కేవలం 4.5 శాతం వడ్డీ మాత్రమే లబ్ధిదారులు భరించాల్సి ఉంటుందన్నారు. పీఎం స్వానిధి పథకం కింద తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే కోట్లల్లో రుణాలు పొంద వచ్చన్నారు... ఈ రుణాలను సక్రమంగా వినియో గించుకుని అభివృద్ధిని సాగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ భద్రతా పథకాల్లో భాగంగా ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన తదితర పథకాలతోపాటు వన్ నేషన్ వన్ రేషన్ కార్డు అనే పథకాలను తీసుకొచ్చిందన్నారు.. రాష్ట్రం నుంచి పీఎం స్వా నిధి పథకం కింద 5 లక్షల 48 వేల 957 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో 5 లక్షల 2 వేల 894 మంది పేదలకు రుణాలి చ్చారన్నారు. రుణ మంజూరులో ఉత్తమ పనితీరు కనబరచిన అవార్డులు గెలిచిన గుంటూరు కార్పొరేషన్, పుత్తూరు, రాయచోటి మేజర్ మున్సిపాలిటీ కమిషనర్లకు అభినందనలన్నారు. అత్యుత్తమ పనితీరు కనపరిచి రాష్ట్ర స్థాయిలో అవార్డులు సాధించిన పలు మైనర్ మున్సిపాలిటీ కమిషనర్లు, బ్యాంకర్లకు కు అభినందనలన్నారు. పేద మహిళలు లక్షాధికారులు కావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్య మన్నారు. మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో వివిధ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. 2020-2024... మధ్య కాలంలో 5.03 లక్షల మందికి 741 కోట్లు రుణాలను అందించగా.. 2024 లోనే పేదలకు 288 కోట్లు రుణాలు అందించామన్నారు. సాంకేతికను ఎక్కువ వాడితే మోసానికి ఆస్కారం ఉండదని, ప్రతి డిజిటల్ ట్రాన్సాక్షన్ కు ప్రోత్సాహం ఉందన్నారు. పీఎమ్ స్వానిధి పథకం సమర్థవంతంగా అమలు చేసినందుకు రాష్ట్ర స్థాయిలో 38 మందికి అవార్డులు పీఎం స్వా నిధి ప్రైస్ అవార్డులను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. పలు మున్సిపాల్టీల కమిషనర్లు, బ్యాంకు అధికారులకు ఈ అవార్డులు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం "పీఎం స్వా నిధి" పథకం ద్వారా పేదలకు ఆర్థిక సాయం అందించి వారి అభివృద్ధికి కృషి చేసినందుకు ఎన్. తేజ్ భరత్, మిషన్ డైరెక్టర్, మెప్మా డైరెక్టర్ కు మంత్రి అభినందించారు. ఎస్ ఎస్ బీసీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ దాస్యం మాట్లాడుతూ పేదలకు లబ్ధి చేసినందుకు అధికారులకు, బ్యాంకర్లకు అవార్డులు ఇవ్వడం అభినందనీయమన్నారు. లబ్ధిదారులు తొలుత పదివేలు లోన్ తీసుకుని సక్రమంగా చెల్లిస్తే 50 వేలు వరకు లోన్లు తీసుకోవచ్చన్నారు. రుణాలు సకాలంలో చెల్లించిన వారికి పది లక్షల ముద్ర లోన్లను సైతం తీసుకోవచ్చు..పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు 5 కోట్ల వరకు రుణం పొందే అవకాశం ఉంటుం దన్నారు. అనంతరం రాష్ట్రం లో పిఎం స్వా నిధి పథకం క్రింద 10 కోట్ల రూపాయల చెక్కులను మంత్రి నారాయణ అందించారు. కార్యక్రమంలో విజయ వాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, విశాఖ పట్టణం మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, గుంటూరు మున్సిపల్ కమిషనర్ పి. శ్రీనివాసరావు, ఎస్బిఐ డీజీఎం, మనీష్ కుమార్ సింగ్, ఎన్టీఆర్ జిల్లా పీడీ మెప్మా వెంకట నారాయణ, తదితర అధికారులు పాల్గొన్నారు.





# జనగణనతో పాటు బీసీ గణన కూడా చేయాలి

**సీఎం చంద్రబాబుకు బీసీ సంఘాల నేతల వినతి**

**వరద బాధితులకు రూ.10 లక్షల విరాళం అందజేత**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** 2025 నుండి దేశ వ్యాప్తంగా జరగనున్న జనగణనలో బీసీ జనగణన కూడా చేపట్టాలని బీసీ సంఘాల నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఏపీ అధ్యక్షులు కేసన శంకర్ రావు నేతృత్వంలో బీసీ ప్రతినిధుల బృందం సీఎంను ఉండవల్లి నివాసంలో కలిసి 10 అంశాలతో కూడిన వినతపత్రాన్ని అందించింది. అమరావతి రాజధానిలో జ్యోతిరావ్ పూలే స్మృతివనం ఏర్పాటు చేయాలని, బీసీ రిజర్వేషన్లను దామాషా ప్రకారం పెంచేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా, దామాషా ప్రకారం రిజ ర్వేషన్లతో పాటు విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో బీసీలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ప్రవేశ పెట్టాలని, బీసీలపై తప్పుడు క్రిమినల్ కేసులు మాఫీ చేయాలని విన్నవించారు. బీసీ నేతలు లేవనెత్తిన అం శాలను సావధానంగా విన్న సీఎం. వారి సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీసీ నేతలు వరద బాధితుల సహాయార్థం రూ.10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించగా, చంద్రబాబు వారిని అభినందించారు. సీఎంను కలిసిన వారిలో జాతీయ, రాష్ట్ర బీసీ సంఘాల నేతలు ఉన్నారు.

# దీపావళి సామన్లు అమ్మే దుకాణాలపై పోలీస్ లు తనిఖీ

**- భద్రతా చర్యలు పాటించాలి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సౌత్ జోన్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, భవ్య కిషోర్ రాజమహేంద్రవరం స్థానిక మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన దీపావళి సామన్లు అమ్మే దుకాణాలపై తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీ భాగంగా భవ్య కిశోర్ వివిధ షాప్ల యజమానులకు మరియు కస్టమర్లకు అవసరమైన జాగ్రత్తలు,భద్రతా చట్టాలు,ఫైర్ సేఫ్టీ నిబంధనలు గురించి సూచనలు ఇచ్చారు. భవ్య కిశోర్ మాట్లాడుతూ, ఈ దీపావళి సమయానికి, పతాకాలు, పేలుడు పదార్థాలు అమ్మే దుకాణాలు అధికంగా అనవ సరమైన ప్రమాదాలను నివారించేందుకు, అవసరమైన భద్రతా చర్యలు పాటించడం అత్యంత ముఖ్యం అని తెలిపారు. ఈ సంద ర్భంగా, షాప్ యజ మానులకు ఫైర్ ఎక్సిట్లు, అగ్నిప్రమాద నివారణ పరికరాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సూచించారు. పేలుడు పదార్థాలను సురక్షిత ప్రాంతాల్లో నిల్వ చేయాలని సూచిం చారు. అమ్మకాల కోసం ఏర్పాటు చేసిన షాప్లు ప్రజా ప్రదేశాలలో అవాంఛనీయంగా ఉండ వద్దని, అందువల్ల ప్రజలతో సురక్షితంగా ఉండడం కోసం విని యోగదారులకు అగ్ని ప్రమాదాల గురించి అవగాహన కల్పిం చాలన్నారు. పేలుడు పదార్థాలను కొనే ముందు, వారి సురక్షతపై దృష్టి పెట్టాలని సూచించారు. రాజ మహేంద్రవరం ప్రజలలో భద్రతా పట్ల అవగాహన పెంచుతాయి.ఇది కేవలం దీపావళి కాలంలోనే కాకుండా, పర్యవసానంగా తరచూ జరుగుతున్న దుర్ఘటనలను నివారించడంలో సహాయపడుతుంది. భద్రతా చట్టాలు, మరియు ప్రజల ప్రవర్తనపై ఇలాంటి తనిఖీలు సమా జంలో మంచి మార్పు లు తీసుకొస్తాయని తెలిపారు. భద్రతా నిబంధనలను ఉల్లంఘిం చకుండా, ప్రజల భద్రతపై దృష్టి సారించడం అత్యంత అవసరమైనదని భవ్య కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఐ నాగరాజు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత అవినీతి వ్యతిరేక పోరాటంలో కట్టుబడి ఉండాలి

**భారత భవిష్యత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర కీలకం**

**ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ప్రజలకు పారదర్శకంగా సేవలందించాలి**


**ఓఎన్జిసి ఈ.డి అసెట్ మేనేజర్ శంతన్ దాస్**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అవినీతి రహిత సమాజం కోసం ప్రభుత్వం, పౌరులు, ప్రైవేట్ రంగం వంటి అన్ని విభాగాలూ ఏకతాటిపైకి రావాలని రాజ మహేంద్రవరం ఓఎన్జిసి ఈ డి అసెట్ మేనేజర్ శంతన్ దాస్ పిలుపు నిచ్చారు. సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ పిలుపుమేరకు విజిలెన్స్ అవేర్ నెస్ వీక్లో భాగంగా మంగళవారం జరిగిన వాకథాన్ను ఆయన ప్రారంభించారు.స్థానిక ఎవి అప్పారావు రోడ్లో ఉన్న గెయిల్ కార్యాలయం వద్ద నుంచి ఓఎన్జిసి ఉద్యోగులు, ఎస్పిఎఫ్, కెవి విద్యార్థులు, ఇతర సిబ్బంది ఓఎన్జిసి బేస్ కాంప్లెక్స్ వరకు వాకథాన్ను నిర్వహించారు. అనంతరం పాత్రికేయులతో శంతన్ దాస్ మాట్లాడుతూ భారత భవిష్యత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర వహించనుందని, అవినీతి వ్యతిరేక పోరాటంలో వారు కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులకు నైతిక నిష్టతో నడుచుకోవాలని ప్రేరేపించారు, ఎందుకంటే పౌర సమాజానికి మార్గదర్శకత్వం ఇవ్వడంలో వ్యక్తిగత ప్రవర్తన ఎంతో కీలకమని చెప్పారు. అక్టోబర్ 28 నుండి నవంబర్ 3 వరకు జరుపబడుతున్న ఓఎన్జిసి విజిలెన్స్ అవగాహన వారోత్సవాల భాగంగా విద్యార్థులలో అవినీతి వ్యతిరేక స్ఫూర్తి కలిగించేందుకు వివిధ పోటీలు, చైతన్య సదస్సులను నిర్వహిస్తు న్నామన్నారు. ఓఎన్జిసి అన్ని విభాగాల్లో పారదర్శకంగా సేవలు అందిస్తోందని,ఇదే విధంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కూడా ప్రజలకు పారద ర్శకంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బేసిన్ మేనేజర్ కర్వానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బత్తుల చేతుల మీదుగా శ్రీవాణి ట్రస్ట్ ద్వారా చెక్కులు అందజేత





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజ కవర్గంలో నూతనంగా నిర్మించే పలు ఆలయాలకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరు అయిన 17. 73 లక్షల రూపాయలను సంబంధిత ఆలయాలకు చెందిన కమిటీ సభ్యులకు ఆయా గ్రామాల కూటమి నాయకులు, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఈవో గారి సమక్షంలో రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అందజేసారు. సీతానగరం మండలం - సీతానగరం గ్రామం సీతారామాంజనేయ వారి ఆలయానికి రూ.260000/- లు, నల్లగొండ గ్రామం - శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి రూ.233000/- లు, రఘుదేవపురం గ్రామం శ్రీ కామేశ్వరి అమ్మ వారి ఆలయానికి రూ. 280000/- లు, కోరుకొండ మండలం కనుపూరు గ్రామం శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయానికి ఐదు లక్షలు, రాజానగరం గ్రామం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయానికి 500000/-రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




## కాల భైరవ.. మరో ప్రయోగంతో రాబోతున్న లారెన్స్

వైవిధ్యమైన పాత్రలు, సెన్సేషనల్ ప్రాజెక్టులతో ప్రేక్షకులను ఆకట్టుకున్న రాఘవ లారెన్స్ ఇప్పుడు కొత్త అవతారంలో కనిపించనున్నారు. 'రాక్షసుడు', 'ఖిలాడి' వంటి చిత్రాలకు పేరొందిన నిర్మాత కోనేరు సత్యనారాయణతో లారెన్స్ క్రేజీ సినిమాతో రెడీ అవుతున్నారు. ఏ స్టూడియోస్ ఎల్ఎల్‌పి, గోల్డ్ మైన్ టెలీ ఫిల్మ్స్, నీలాద్రి ప్రొడక్షన్స్, హవీష్ ప్రొడక్షన్స్ బ్యానర్లు కలసి భారీ ప్రాజెక్ట్ గా 'కాల భైరవ' ను తెరపైకి తీసుకువస్తున్నాయి. డైనమిక్ స్టార్ రాఘవ లారెన్స్ ఈ సినిమాతో 25వ చిత్రాన్ని పూర్తి చేసుకుంటున్నారు. తన కెరీర్‌లో నూతన కోణాన్ని పరిచయం చేస్తూ, ఈసారి సూపర్ హీరో పాత్రలో కనిపించనున్నారు. ప్రముఖ దర్శకుడు రమేష్ వర్మ, 'రాక్షసుడు' వంటి సక్సెస్ ఫుల్ సినిమాలు ఇచ్చిన ట్రాక్ రికార్డ్ తో ఈ భారీ ప్రాజెక్ట్ కు సారథ్యం వహిస్తున్నారు. ఫస్ట్ లుక్, టైటిల్ పోస్టర్ విడుదలతోనే ప్రేక్షకుల్లో సినిమాపై ఆసక్తి పెరిగింది. 'ది వరల్డ్ విత్ ఇన్', 'ఏ పాన్ ఇండియా సూపర్ హీరో ఫిల్మ్' లాంటి ట్యాగ్ లైన్స్ సినిమాకు ఉన్న అంచనాలను మరింత పెంచేశాయి. ఈ సినిమాను 200 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. రాఘవ లారెన్స్ లుక్ ఇప్పటికే అందరిలో ఆసక్తిని రేపుతోంది. హీరో లుక్ లోని కఠినత్వం, పవర్ చూసి అభి మానులు సంతోషిస్తున్నారు. సూపర్ హీరోగా లారెన్స్‌కి ఇది ఒక కొత్త దశను ప్రారంభించనుందని చెప్పవచ్చు. కోనేరు సత్యనారాయణ మరియు మనీష్ షా నిర్మాణ విలువలతో ఈ ప్రాజెక్ట్ పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోంది. ఈ యాక్షన్ అడ్వెంచర్ మూవీ నవంబర్ నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. భారీ థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించేందుకు మేకర్స్ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 2025 వేసవిలో ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో భారీ ఎత్తున విడుదల కానుంది. లారెన్స్ అభిమానులు ఇప్పటికే ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. రమేష్ వర్మ దర్శకత్వంలో లారెన్స్ సూపర్ హీరోగా కనిపించబోతుండటంతో ఈ సినిమా సరికొత్తగా ఉండబోతోందన్న టాక్ వినిపిస్తోంది. మేకర్స్ అందించే మరిన్ని వివరాల కోసం అందరూ ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

# సినీ వాయిస్

## విశ్వంలో కావ్య థాపర్



### గోపీచంద్ మూవీకి లాభమెంత? నష్టమెంత?

గోపీచంద్, కావ్య థాపర్ జంటగా నటించిన మూవీ విశ్వం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన ఈ సినిమాకు శ్రీను వైట్ల దర్శకత్వం వహించారు. అక్టోబర్ 11వ తేదీన రిలీజైన ఈ సినిమా బడ్జెట్ ఎంత? బ్రేక్ ఈవెన్ టార్గెట్ ఎంత? ఇప్పటి వరకు వసూలు చేసిన కలెక్షన్లు ఎంత? అనే వివరాల్లోకి వెళితే... మాచో స్టార్ గోపీచంద్, కామెడీ చిత్రాల స్పెషలిస్ట్ శ్రీనువైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన విశ్వం బాక్సాఫీస్ వద్ద బాగానే సందడి చేసింది. ఈ సినిమా రిలీజైన టైమ్‌లో రజనీకాంత్, ఎన్టీఆర్ వంటి స్టార్స్ సినిమాలు థియేటర్‌లో ఉన్నాయి. దీనికి తోడు చిన్నా పెద్దా సినిమాలు కూడా టఫ్ ఫైట్ ఇచ్చాయి. పండగ సెలవులలో కుమ్మిపడేసిన విశ్వం.. తర్వాత కూడా అదే జోష్ కంటిన్యూ చేసింది. రోజుకు రూ. 30 నుంచి రూ.40 లక్షల రేంజ్‌లో షేర్ కొట్టి ట్రేడ్ వర్గాలనే ఆశ్చర్యపరిచింది.హిట్ కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూశారు దర్శకుడు శ్రీను వైట్ల, హీరో గోపీచంద్. ఇద్దరూ ఫ్లాప్స్‌లో ఉండటంతో ఈ కాంబినేషన్ ఎలా వర్కవుట్ అవుతుందోనని విశ్లేషకులు సైతం షాక్ అయ్యారు. గతంలో మాదిరిగా మాస్, యాక్షన్, ప్రయోగాల జోలికి పోకుండా తనకు అచ్చొచ్చిన కామెడీనే నమ్ముకుని విశ్వం తెరకెక్కించారు శ్రీనువైట్ల.నటీనటులు, సాంకేతిక నిపుణుల రెమ్యునరేషన్, ప్రమోషనల్ కార్యక్రమాలతో కలిపి రూ.27 కోట్ల బడ్జెట్‌తో విశ్వం సినిమాను తెరకెక్కించారు . చిత్రాలయం స్టూడియోస్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్స్‌పై వేను దొనేపూడి, టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల, కొండల్ జిన్నాలు సంయుక్తంగా నిర్మించారు. ఈ మూవీలో గోపీచంద్, కావ్య థాపర్ హీరో హీరోయిన్లుగా నటించగా.. జిషు సేన్ గుప్తా, నరేష్, ప్రకాష్ రాజ్, సునీల్, ప్రగతి, శ్రీకాంత్ అయ్యం గార్, నాగినీడు తది తరులు కీలక పాత్ర పోషించారు.

## 'గుంటూరు కారం'పై అసంతృప్తి లేదు..!



ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి ఈ ఏడాది ఆరంభంలో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబోలో వచ్చిన గుంటూరు కారం సినిమాతో వచ్చింది. ఆ సినిమాలో హీరోయిన్‌గా శ్రీలీల నటించగా మీనాక్షి చౌదరి ఒక చిన్న పాత్రలో నటించింది. కథలో అసలు ప్రాముఖ్యత లేని పాత్ర ఇచ్చి మీనాక్షికి త్రివిక్రమ్ అన్యాయం చేశారు అంటూ కొందరు కామెంట్స్ చేశారు. ఇలాంటి ఆఫర్ ఇవ్వకున్నా బాగుండేది అంటూ కొందరు ఆ సమయంలో మీనాక్షి పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ ఆమెకు మద్దతుగా నిలవడం జరిగింది. గుంటూరు కారం సినిమా ఆమెకి పెద్దగా పేరు తెచ్చింది లేదు. అయినా కెరీర్ పరంగా ఆమెకు వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. ఇదే ఏడాదిలో ఆమె నటించిన సూపర్ స్టార్ విజయ్ తో నటించిన ది గోట్ సినిమా విడుదల అయింది. ఆ సినిమాకి మంచి మార్కులు పడ్డాయి. భారీ అంచనాల నడుమ రూపొందిన లక్కీ భాస్కర్ సినిమాలో దుల్కర్ సల్మాన్ కి జోడీగా మీనాక్షి చౌదరి నటించింది. సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇటీవల మీడియా ముందుకు వచ్చిన మీనాక్షి చౌదరి పలు విషయాల గురించి మాట్లాడింది. మహేష్‌బాబు గుంటూరు కారం సినిమాలో నటించే అవకాశం వచ్చినప్పటికీ, చాలా చిన్న పాత్ర అవ్వడంతో పాటు ప్రాధాన్యత లేకపోవడం నిరాశను కలిగించిందా అంటూ ప్రశ్నించిన సమయంలో ఆమె స్పందిస్తూ... గుంటూరు కారంలో నటించడం మంచి అనుభవంగా మిగిలింది.

## 11 వికెట్లు తీసినా.. తుది జట్టులో నో ఛాన్స్!



న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో వరుస ఓటములతో చతికిలపడిన టీమిండియా.. ఆఖరి పోరుకు సిద్ధమవుతోంది. ముంబైలోని వాంఖడే వేదికగా శుక్రవారం(నవంబర్ 1)నుంచి ప్రారంభమయ్యే మూడో టెస్ట్‌లో న్యూజిలాండ్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. అనూహ్యంగా తొలి రెండు టెస్ట్‌ల్లో పరాజయంపాలైన టీమిండియా ఇప్పటికే 0-2తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కోల్పోయింది. కనీసం ఆఖరి మ్యాచ్‌లోనైనా విజయం సాధించి పరువు కాపాడుకోవాలని భావిస్తోంది. మరోవైపు 36 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ మ్యాచ్ గెలవడంతో పాటు సుదీర్ఘ ఫార్మాట్ చరిత్రలోనే తొలి సిరీస్ విజయాన్నందుకున్న న్యూజిలాండ్.. క్లీన్ స్వీప్‌పై కన్నేసింది. దాంతో మూడో టెస్ట్ కూడా ఇరు జట్ల మధ్య హెూరాహెూరీగా సాగే అవకాశం ఉంది.

**నో స్పిన్ ట్రాక్..**

తొలి రెండు టెస్ట్‌ల్లో చేసిన తప్పిదాలను గుర్తించిన టీమిండియా మేనేజ్‌మెంట్ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. స్పిన్ బౌలింగ్ ఆడటంలో భారత బ్యాటర్లు తడబడ్డారనే విషయాన్ని గ్రహించిన గౌతమ్ గంభీర్.. పిచ్ తయారీ విషయంలో తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. టర్నింగ్ ట్రాక్ కాకుండా.. మూడో టెస్ట్ కోసం బ్యాటింగ్, బౌలింగ్‌కు సమతూకంగా ఉండే పిచ్‌ను రెడీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దాంతో తుది జట్టులో కూడా మార్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పుణె వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో 11 వికెట్లతో సత్తా చాటిన వాషింగ్టన్ సుందర్‌పై కూడా వేటు వేసేందుకు టీమిండియా మేనేజ్‌మెంట్ సిద్ధమైనట్లు తెలుస్తోంది.

**సుందర్‌పై వేటు..**

రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజాలను ప్రధాన స్పిన్నర్లుగా జట్టులో కొనసాగించనున్నారు. ఈ క్రమంలోనే సుందర్‌పై వేటు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అనూహ్యంగా రెండో టెస్ట్ బరిలోకి దిగిన సుందర్.. తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసి.. అత్యుత్తమ బౌలింగ్ గణంకాలు నమోదు చేశాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓడినా.. వాషింగ్టన్ సుందర్ ఆటతీరుపై సర్వత్రా ప్రశంసల జల్లు కురిసింది.

## స్మృతి మంధాన శతకం.. న్యూజిలాండ్‌పై భారత్ ఘన విజయం!




న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను భారత మహిళల జట్టు 2-1తో కైవసం చేసుకుంది. మంగళవారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన సిరీస్ డిసైడర్ మ్యాచ్ అయిన మూడో వన్డేలో టీమిండియా 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన(122 బంతుల్లో 10 ఫోర్లతో 100) సూపర్ సెంచరీతో విజయంలో కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 49.5 ఓవర్లలో 232 పరుగులు చేసింది. బ్రూక్ హాల్లీడే(96 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 86) తృటిలో శతకం చేజార్చుకోగా.. జార్జియా ప్లిమ్మర్(39) కీలక ఇన్నింగ్స్ ఆడింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ(3/39) మూడు వికెట్లు తీయగా.. ప్రియా మిశ్రా(2/41) రెండు వికెట్లు పడగొట్టింది. రేణుకా సింగ్, సైమా థాకోర్ తలో వికెట్ తీసారు.అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 45.2 ఓవర్లలో 4 వికెట్లకు 236 పరుగులు చేసింది. స్మృతి మంధాన శతకంతో పాటు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(68 బంతుల్లో 8 ఫోర్లతో 70 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో సత్తా చాటింది. న్యూజిలాండ్ బౌలర్లలో హన్నా రోవే రెండు వికెట్లు తీయగా.. సోఫియా డివైన్, ఫ్రాన్ జోనాస్ తలో వికెట్ తీసారు. 233 పరుగుల లక్ష్యచేధనలో టీమిండియాకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఓపెనర్ షెఫాలీ వర్మ(12) తీవ్రంగా నిరాశపర్చగా.. యస్తికా భాటియాతో కలిసి మంధాన ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. రెండో వికెట్‌కు 72 పరుగులు జోడించిన అనంతరం యస్తికా భాటియా సోఫియా డివైన్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. క్రీజులోకి హర్మన్‌ప్రీత్ కౌర్ రాగా.. స్మృతి మంధాన 73 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుంది. ఆచితూచి ఆడిన ఈ జోడీ వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. కాస్త దూకుడుగా ఆడిన హర్మన్‌ప్రీత్ కౌర్ 54 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. స్మృతి మంధాన 121 బంతుల్లో సెంచరీ సాధించింది. ఆ వెంటనే మంధాన ఔటవ్వగా.. క్రీజులోకి వచ్చిన జెమీమా రోడ్రిగ్స్(11) గెలుపు ముంగిట పెవిలియన్ చేరింది. తేజల్ హసాబిన్స్‌తో కలిసి హర్మన్‌ప్రీత్ కౌర్ విజయలాంఛనాన్ని పూర్తి చేసింది.

## గౌతమ్ గంభీర్ యూటర్న్.. స్పిన్ ట్రాక్‌కు దండం !



న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌లో వరుస పరాజయాలతో చతికిలపడిన టీమిండియా.. ఆఖరి పోరుకు సిద్ధమవుతోంది. ముంబైలోని వాంఖడే వేదికగా శుక్రవారం(నవంబర్ 1)నుంచి ప్రారంభం కానున్న మూడో టెస్ట్‌లో న్యూజిలాండ్‌తో ఆతిథ్య టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. అనూహ్యంగా తొలి రెండు టెస్ట్‌ల్లో పరాజయంపాలైన టీమిండియా ఇప్పటికే 0-2తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కోల్పోయింది. కనీసం ఆఖరి మ్యాచ్‌లోనైనా విజయం సాధించి పరువు కాపాడుకోవాలని రోహిత్ సేన భావిస్తోంది. మరోవైపు 36 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ మ్యాచ్ గెలవడంతో పాటు సుదీర్ఘ ఫార్మాట్ చరిత్రలోనే తొలి సిరీస్ విజయాన్నందుకున్న న్యూజిలాండ్.. క్లీన్ స్వీప్‌పై కన్నేసింది. దాంతో మూడో టెస్ట్ కూడా ఇరు జట్ల మధ్య హెూరాహెూరీగా సాగే అవకాశం ఉంది.

**నో ర్యాంక్ టర్నర్..**

పుణె వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో ర్యాంక్ టర్నర్ వికెట్‌తో న్యూజిలాండ్‌ను బోల్తా కొట్టించాలని టీమిండియా రచించిన వ్యూహం బోల్తా కొట్టింది. తొలి రోజు నుంచే గింగిరాలు తిరిగిన స్పిన్ ట్రాక్‌పై భారత బ్యాటర్లు తేలిపోయారు. భారత స్పిన్నర్లను న్యూజిలాండ్ బ్యాటర్లు సమర్థవంతంగా ఎదుర్కొని సాధారణ స్కోర్ నమోదు చేశారు. అనంతరం టీమిండియా అదే స్పిన్‌కు విలవిలలాడి తక్కువ స్కోర్‌కే ఆలౌటైంది. దాంతో కివీస్‌కు 103 పరుగుల ఆధిక్యం దక్కింది. ఈ లీడ్ టీమిండియా ఓటమిని శాసించింది. మరోవైపు న్యూజిలాండ్ స్పిన్నర్ మిచెల్ సాంట్నర్.. కెరీర్ బెస్ట్ గణంకాలు నమోదు చేశాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో 13 వికెట్లు పడగొట్టాడు.

**గంభీర్ యూటర్న్..**

ఈ క్రమంలోనే స్పిన్ పిచ్ విషయంలో టీమిండియా మేనేజ్‌మెంట్ యూటర్న్ తీసుకుంది. మూడో టెస్ట్ జరిగే వాంఖడే మైదానంలో బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే వికెట్‌ను సిద్ధం చేయాలని క్యూరేటర్‌కు సూచించినట్లు తెలుస్తోంది. రెండో రోజు నుంచి స్పిన్‌కు అనుకూలించేలా పిచ్ తయారు చేస్తున్నట్లు సమాచారం. స్పిన్ ఆడటంలో భారత బ్యాటర్లు తడబడుతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. స్పిన్‌తో పాటు బెంగళూరు టెస్ట్‌లో భారత బ్యాటర్లు పేస్ బౌలింగ్‌కు కూడా ఇబ్బంది పడ్డారు. కివీస్ స్వింగ్ బౌలింగ్‌కు 46 పరుగులకే కుప్పకూలారు.

విశ్వంవాయిస్ తెలుగుదినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- కెరీర్ వాయిస్
- క్రీడా వాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiamma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com